Regd No. N. 45 / M. 3813

నెల ఒక అణా

102886

యుగోస్లావియాకు జర్మనీఅంత్య సందేశము

పోయినరాజ్య భాగానికై రుమేనియా ఒత్తిడి

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసం॥ర చైత్ర శు॥ ౬ (౩౦-౬-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౯౧

యుగోస్లావియాలో సైనిక సన్నాహం

కెరెన్, హరారుల పతనము

ఆఫ్రికాలో బ్రిటిషువిజయాలు

ఆఫ్రికాలో అన్నిరంగములలోను ఇటాలీయసేనలు పారిపోవుచున్నవి.

మార్చి ౨౭ వ తేదీన టితో బ్రిటిషుసోమాలీలాండు అంతయు తిరిగి బ్రిటిషువారిస్వాధీనమునకు వచ్చినది. బ్రిటిషుసామ్రాజ్యసేనలు బెర్బెరా నుండి హెర్గీసియాకుపోవు రోడ్డుపై ప్రయాణము ప్రారంభించెను.

ఇరిట్రియాలో మార్చి ౨౭ వ తేదీనాటికి బ్రిటిషుసేనలు కెరెనుకు రక్షణగానుండు మరికొన్ని దుర్గములను పట్టుకొని, కెరెనులోను చుట్టుప్రక్కలనుండే ఇటాలీయసేనలపై ఫిరంగులను అగ్నివర్షముగా కురిపించసాగెను. ౨౭ వ తేదీనాటికి కెరెన్ బ్రిటిషువారివశమయ్యెను. దీనితో ఇరిట్రియా యంతయు బ్రిటిషువారికి చిక్కినట్లేయగుచున్నను. ఇక మిగిలియుండే ప్రధానపట్టణమగు అస్మారా, ముఖ్యమైన రేవుపట్టణమగు మసావాలు సులభంగానే బ్రిటిషువారికి వశమవచ్చును. బ్రిటిషుసేనలు అస్మారావైపు పారిపోవుచున్న ఇటాలీయసేనలను తరుముకొనుచు పోవుచున్నవి.

అబిసీనియాలో బ్రిటిషుసేనలు మార్చి ౨౭ వ తేదీనాటికి తూర్పుభాగంలో జిగ్జిగా పడమరగానున్న మర్దాకనుమను దాటి హరారువైపు ప్రయాణమును ప్రారంభించెను. దక్షిణభాగంలోనే ఘోర్లీనుండి ఉత్తరంగాపోవుచుండెను.

... వ తేదీన బ్రిటిషువారి ... అడిస్అబాబా డిరుదావాలమధ్య రైలుపైనను బాంబులను వేసినవి. ౨౪ వ తేదీ ట్రిపోలిపై బాంబులువేయబడినవి. ఇదేరోజు స్కార్పెంటోలో విమానాశ్రయాలమీదను, డోడెకనీసులోని అస్త్రిపేలియాదీవిదగ్గర నౌకలమీదను బాంబులువేయబడినవి. ... మార్చి ౨౪ వ తేదీన అడిస్అబాబా జిబూటీ రైల్వేమీదను, డోడెకనీసు దీవులమీదను బాంబులు వేయబడినవి.

బ్రిటిషువారిమాల్టాపై మార్చి ౨౨ వ తేదీనను, ౨౫ వ తేదీనను జర్మనువిమానాలు బాంబులు వేసినవి, ౧౫ జర్మనువిమానాలు క్రిందకూల్చబడినవి.

తూర్పు మధ్యధరాసముద్రంలో అడ్మిరల్ సర్ ఆన్డ్రూ కనింగుహాం గారి అధికారంక్రింద నుండు నౌకాదళము ... ఇటలీ నౌకాదళము కనబడెను. కాని బ్రిటిషువారినౌకలను చూడగానే ఇటలీవారినౌకలలోనుండి కొన్ని పారిపోయెను, మిగిలినవాటిని బ్రిటిషునౌకలు యుద్ధముచేయించెను. ...

అట్లాంటిక్ సముద్రంలో జర్మను యుద్ధనౌకలు

గ్రీసులవిజయాలు

జర్మనీ, బ్రిటనుల యుద్ధము

యుగోస్లావియాకు జర్మనీ అంత్య సందేశము

యుగోస్లావియా నుండి జర్మనులు లేచిపోవుట

రష్యా జర్మనీలతో జపాను సంభాషణలు

అమెరికా రేవులలోని డేనిషునావలు, ఇటలీ నావలు

ఇంగ్లండు అమెరికాల ఒడంబడిక

ఆంధ్రవాఙ్మయ సేవాసమితి

బెంగాల్ ప్రధానిపై పరువునష్టం దావా

హిందూ వకీళ్ల తరఫున చేసిన ఫిర్యాదును కొట్టివేసిరి

కలకత్తా, మార్చి ౨౯:

బెంగాలులో జవాబు సందర్భంలో హిందూ న్యాయవాదులకు అందరికిని పరువునష్టం కలిగించినట్లు బెంగాలు ప్రధానమంత్రి అయిన ఏ. కే. ఫజలుల్ హక్ గారిపై ఫణీంద్ర నాథ ముఖర్జీగారు దావా చేసి ఉండిరి. బెంగాలు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు యీ కేసును కొట్టివేసినారు. వారి తీర్పులో క్రింది అంశాలు తెలిపినారు. ఈ సందర్భములో ఇంగ్లాండులోనూ ఇండియాలోనూ ఒకే విధమైన సూత్రం అవలంబించుచున్నారు. ఒక వర్గానికి గాని, అందులో కొందరికి గాని మానన ష్టకరముగా ప్రకటన జరిగినప్పుడు వ్యక్తులు పరువునష్టపు దావా చేయడానికి వీలు లేదు. అట్లు ఒక వర్గమంతటికిని పరువునష్టం కలిగినను ప్రకటనలో నిందాంశాలు తనకు వర్తిస్తాయని దావా చేసే వ్యక్తి రుజువు పరచగలిగి ఉండవలెను.

న్యాయవాదులు అందరును ఫిర్యాది తెలిపిన విధంగా ప్రవర్తిస్తున్నట్లు ప్రతిపక్షము వారు ఒప్పుకొనుటలేదు కాని హిందూ న్యాయవాదులను ఉద్దేశించే ప్రకటన జరిగినట్లు స్పష్టమగుచున్నది. అయినను హిందూ న్యాయవాదుల వర్గం మీద ఆక్షేపణ జరిగినప్పుడు వ్యక్తిగతంగా ఒక హిందూ న్యాయవాది దావా చేయుటకు న్యాయశాస్త్రాలు ఒప్పుకొనవు. ప్రధానమంత్రి వంటి ఉన్నతాధికారిపై వచ్చిన కేసును ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు కోర్టులో కొట్టివేయును క్రింది కోర్టులలో యికముందు యిటువంటి కేసులను పట్టరను అభిప్రాయముతో ఈ కేసును కొట్టివేసినట్లు కొందరికి అపోహ కలగవచ్చును కాని అట్లు అనుకొనుట చాలా పొరపాటు.

• ” ధ్యతగల వ్యక్తులెవరు గాని యీ మాటలు అనుట న్యాయస్థానాలలో అధికారులకును, ఉన్నతాధికారులకును అందరికిని సమానమైన న్యాయవాక్యాలు ఉండును. ఇట్టి ప్రజల హక్కులను కాపాడి అనుల్లంఘనీయముగ ఉంచుట కొఱకే ప్రభుత్వము తమవంటి వ్యక్తులను నియమించినది”

—

పద్మశాలి మహాసభలు

—

శ్రీమాన్ “గోలకొండపత్రిక” సంపాదకులు గారి సన్నిధికి:—

అయ్యా! ౨౭వ మార్చి ౧౯౪౧ “గోలకొండ పత్రిక”లో తేది ౯,౧౦,౧౧ ఏప్రిల్ ౧౯౪౧ లో నాలందు మానుకోటలో జరుగబోవు పద్మశాలి సభల అహ్వానములు ప్రకటించబడినవి. అందు నన్ను మరియు యన్. వెంకటస్వామిగారిని మమ్ములను విచారించకనే పై సభలకు ప్రారంభకులుగా నియమించినందులకు ఇదువరకే మేము అహ్వాన సంఘమువారికి పై యుద్యమమునకు మేము పాల్గొనుటకు వీలులేదని రిజిష్టరు పోష్టుద్వారా తెలిపితిమి. ఐనను వారు ఈ విషయము వేరొకరిని నియమించుకొనక మమ్ములనే ప్రారంభకులుగా యుంచినట్లు మీ పత్రికలో ప్రకటించినందుకు మళ్లీ మేము మీ పత్రిక ద్వారా పై యుద్యమములో పాల్గొనజాలమని తెల్పుకొనుచున్నాము.

ఇట్లు

యెల్దండి అనంతయ్య,

కార్యదర్శి

నిజాంరాష్ట్ర పద్మశాలి యువజన సంఘము.

—

మూడుకాళ్ల కోడి

—

[ఒక విలేఖరి]

—

గార్ల, అర్ది బేహస్తు ౧౬.

గార్ల గ్రామములో ఒక గొండ్లవాని యింట ఒక కోడిపిల్ల మూడుకాళ్లతో వెలువడినది, ఇప్పటికి ౨౨ రోజులైనది రెండుకాళ్ళకు వెనుక మూడవ కాలు గిట్టనకాలువలెనే పూర్తిగా నేలకానుచున్నది. ఇంతవరకది సజీవముగ నున్నది.

—

సికింద్రాబాదులో ‘పాకిస్థాన్’ దినము

—

సికింద్రాబాదులో ౨౭ మార్చినాడు ముస్లిం యూనియన్ సంఘమువారి యాజమాన్యంలో పాకిస్థాన దినము జరిగెను. హైదరాబాదు మున్ ఓ అబ్దుల్ రవూఫ్ గారు వచ్చి అధ్యక్షత వహించిరి. హైదరాబాదునుండి వచ్చి పాల్గొన్నవారే ఎక్కువమంది. మొత్తం ౧౦౦౦ మంది వచ్చిరి. సభకు విజయము కోరుచు నవాబ్ బహాదర్ యార్ జంగు బహాదర్ గారు, సయ్యద్ మహమ్మద్ హుసేన్ గారు మున్నగువారలు సందేశాలు పంపిరి. పాకిస్థానమును సమర్థించు తీర్మానమును ప్రవేశపెట్టినతర్వాత దానిని బలపరచుచు హాఫిజ్ ఖాజాపాషా గారును, బుర్హానుద్దీన్ గారును, బుర్హానుద్దీన్, నిజాముద్దీన్ గారలును “వక్తు” పత్రికా సంపాదకుడును ఉపన్యసించిరి. అధ్యక్షుల వారు పాకిస్థానము మీదవచ్చిన ఆక్షేపణలు అన్యాయములనిచెప్పి, హైదరాబాదు సంస్థానానికి దత్తమండలాలను ఇచ్చివేయవలెనని చెప్పిరి. సభరాత్రి ౧౧ గంటలకు ముగిసెను.

—

నిజాంరాష్ట్ర విశ్వబ్రాహ్మణులకు హెచ్చరిక

—

సికింద్రాబాదు [దక్కన్]

విశ్వబ్రాహ్మణ సంస్కరణ సంఘమువారు నిజాంరాష్ట్ర విశ్వబ్రాహ్మణులకు గావించిన ఒక హెచ్చరికలో ఈ క్రిందివిధముగా తెలిపినారు —

ఇటీవల నిజాంరాష్ట్ర సనాతనవిశ్వబ్రాహ్మణ మహాసభ యను పేరుతో సికింద్రాబాదు, లాలాగుడయందు ప్రత్యేకముగా సంస్కరణ వివాహములను ఖండించే కక్షతో చేయబడిన మహాసభను గూర్చి మొదటినుండియు అది అన్యాయమని అనేక తాలూకాలనుండి రిజిస్టరీ ఉత్తరముల ద్వారాను, కరపత్రాలద్వారాను పలువురు అసమ్మతి తెల్పినను ఈ మహాసభ ఏర్పాటు చేసిన సంగతి తెలిసినదే. దీనికై కొన్ని వేలరూపాయలు ఖర్చు చేసియున్నారు. రాష్ట్రప్రతినిధులను ఎన్నుకొనక, హైదరాబాదు సికింద్రాబాదులవారితో మాత్రము జరిపిన సభను మహాసభయనజాలము— కాబట్టి ఆసభ చేసిన తీర్మానాలు నిజాంరాష్ట్ర విశ్వబ్రాహ్మణులందరిని బంధించజాలవని ముందుగా తెల్పుచుండినను, ఆసభవారు వినిపించుకొనలేదు—

ఇట్టిసభకు ఛాలెంజిగా ౧౯౪౧ మార్చి నెల, ౯వ తేదులలో జాన్షెడ్ హాలులో బ్ర. సిద్దోజియల్లయ్యాచారిగారి అధిపత్యంలో జరిగిన సభసంగతి అందరికిని తెలిసినదే—ఆసభలో తీర్మానములను తెలిపినదే— హైదరాబాదు విశ్వబ్రాహ్మణ సేవా సంఘమువారు చేసినకృషి ఫలితంగా విరివిగా సభ్యులు అంగీకరించుటచే కొన్ని వివాహాలు కూడా జరిగినవి, జరుగనున్నవి—కాబట్టి అక్కడయెనికిన వారలకు గ్రామాలలో విరివిగా వివాహాలు చేసికొనవచ్చును. మీకు యిబ్బందులు కలిగించినవారు సివిల్ లేక క్రిమినల్ కోర్టుచర్యలకు పాలగుదురు— ఏదేని వివరములను తెలిసికొనగోరువారు ఈ దిగువ విలాసమునకు వ్రాసి తెలిసికొనవచ్చును—

నిజాంరాష్ట్ర విశ్వబ్రాహ్మణమహాజనసభ జరుపుటకై ప్రయత్నములు జరుగుచున్నవి— ఆసభలో ఆర్థిక, నైతిక, సాంఘిక, పారిశ్రామికాది విషయాలపై చర్చజరిగి, సభవారామోదించునట్లు తీర్మానాలు చేయబడును—

“విశ్వబ్రాహ్మణసంస్కరణసంఘము, కవ్మరిగూడ, సెం ఉ.౧౦౦, సికింద్రాబాదు [దక్కన్]

—

బీదలకు ఉచిత ఆయుర్వేదచికిత్స

నారాయణగూడం డిస్టలరీ కంపౌండులోపల వాసుదేవదక్కన్ ఆయుర్వేద ఫార్మసీయందు ధర్మౌషధాలయము తా॥ ౧ ఆర్దిబెహస్తు నుండి స్థాపింపబడినది బీదలకు ఔషధములు ఉచితముగా ఇవ్వబడును—

అందరు ఈ చికిత్సాలయమునుండి లాభము నుపొందగలరు—

ఇట్లు

హాకీం బి. మార్కండేయులు

నారాయణగూడ, హైదరాబాదు (దక్షిణ)

—

నిజాంరాష్ట్రంలో ఆయుర్వేదాభివృద్ధి

బెజవాడ ఆంధ్రఆయుర్వేదపరిషత్ వార్షికసమావేశపు తీర్మానాలు

—

పై ఆంధ్రఆయుర్వేదపరిషత్తు వార్షిక సమావేశము ది ౨౯-౩-౪౧ వ తేదీన ఉదయం ౭ గంటలనుండి హైదరాబాదు వాస్తవ్యులగు ఆయుర్వేదాచార్య శతావధాని పండిత వేదాల తిరుమల వెంకటరామానుజస్వామిగారి అధ్యక్షతను బెజవాడలో శ్రీ రామమోహన గ్రంథాలయ హాలునందు జరుపబడినది, అందు చెన్నరాష్ట్ర మూకేంద్ర దేశీయ వైద్యసంఘమునకు ఎన్నుకోబడిన సభ్యులకందరకును సన్మానసందర్భమున అల్పాహారవిందు [టీపార్టీ] ఆంధ్ర ఆయుర్వేదపరిషత్తు బెజవాడ పట్టణ ఆయుర్వేద వైద్యమండలి విజయవాడ ఆయుర్వేదప్రచారక సంఘముల యొక్క సభ్యులచే గావింపబడెను.

స్థాయిసంఘ సభ్యుల ఎన్నిక సందర్భములో గడచిన సంవత్సరమున ఎన్నుకొనబడిన స్థాయిసమితి సభ్యులనే ఈ సంవత్సరముకూడా స్థాయిసమితి సభ్యులుగ ఎన్నుకొనుటకు తీర్మానించబడెను.

గడచిన సం॥ ఎన్నుకొనబడిన స్థాయిసమితి సభ్యత్వస్థానములలో ఒక స్థానము ఖాళీ అయినందున ఆస్థానమున గుంటూరు వాస్తవ్యులగు ప్రొఫెసర్ డి. రంగాచార్యులగారిని సభ్యులుగా ఎన్నుకొనిరి—

ఈ సంస్థ యొక్క అభివృద్ధికి కావలసిన ప్రచారము జరుపుటకును, సాధారణ సభ్యులను జేర్చుటకును సంచారమొనర్చు పనిజేయుటకై ఈ క్రిందివారిని ఉపసంఘముగా ఎన్నుకొనిరి ఈ ఉపసంఘం వారు ఇంకను కొందరిని సహాయులుగ జేర్చుకొనవచ్చును. ౧ శ్రీ చావలి బాలసుందరరావుగారు (నిజాంపట్నం) ౨ శ్రీ గోనెళ్ల వెంకటేశ్వర్లు గారు (బెజవాడ) ౩ శ్రీ వెంపటి కోటేశ్వర శాస్త్రి గారు (సంగంజాగర్లమూడి) ఆంధ్రాయుర్వేదపరిషత్తును, మద్రాసు హైదరాబాదు ప్రభుత్వములచే రిజిష్టరుజేయించుటకు కావలసిన కార్యక్రమమును నడిపించుటకై ఈ క్రిందివారిని ఉపసంఘముగ సభవారు ఏర్పాటుజేసిరి:— ౧ శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మ గారు, ౨ డాక్టరు దంటు సుబ్బావధాని గారు, ౩ శ్రీ కూర్మా వెయ్యన్న గారు, ౪ ప్రొ. డి. రంగాచార్యులు గారు ౫ విద్వాన్ నాగలింగం వెంకటేశ్వరశాస్త్రి గారు, ౬ డా॥ అ॥ లక్ష్మీపతి గారు, పై ఉపసంఘము నందు అధ్యక్షులును, కార్యదర్శులును అధికారిక సభ్యులుగనుందురు— ఆయుర్వేదమును వృద్ధిజేయవలయునను గౌరవాదరభావములతో సంవత్సరంబున కొకటికి ముప్పది అయిదు వేల రూపాయలను, అందుకై వ్యయపరచుటకేర్పరచి ఒక బోర్డు నేర్పాటుచేసి కార్యక్రమమును నడిపించుచున్నందులకు నిజాం ప్రభుత్వమువారిని సభవారు అభినందించిరి—

తమ రాష్ట్రమునగల అధిక సంఖ్యాకులయిన ఆంధ్రులను దృష్టియందుంచుకొని, ఆయుర్వేద బోధనమందును, కాలేజి ఆయుర్వేద విద్యాప్రణాళికయందును విద్యాబోధనయందును, ఆంధ్రులకు చాలినంత అవకాశము సంపూర్ణముగ నొసంగగలందులకు, నిజాం ప్రభుత్వము వారిని, తదధికారులను మహాసభవారు ప్రార్థించిరి—

ఆంధ్ర ఆయుర్వేదవిద్యాపీఠ పరీక్షోత్తీర్ణులగు వైద్యవిద్యార్థులకు తమ ఆయుర్వేదప్రణాళికననుసరించి వైద్యశాలలయందును విద్యాలయములయందును ఉద్యోగములనొసంగి గౌరవమొసంగగలందులకు శ్రీ శ్రీ నిజాం ప్రభుత్వము వారిని మహాసభవారు కోరిరి—

కృష్ణాజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు బోర్డుఖర్చు తగ్గించుటకై ఆజిల్లాయందుగల పాతిక ఉచిత వైద్యశాలల] లో ఒక అలోపతి వైద్యశాల నైనా తగ్గించక ప్రత్యేకము, ౨౬ ఆయుర్వేద వైద్యశాలలను తగ్గించుటవలన ఆయుర్వేదాభివృద్ధికిని, ప్రజలకు తీరరాని నష్టము కలిగించు చున్నారు కాన అట్టి పాక్షికాభిమానమును సభవారు నిరసించిరి— వైద్యశాలలను పునరుద్ధరించి ప్రజలయొక్క బాధలను నివారించి ఆయుర్వేద వైద్యాలయములను తిరిగి స్థాపించుటకు ప్రభుత్వమువారికిని స్పెషల్ ఆఫీసరు గారికిని సభవారు సూచించిరి

నిజాంరాష్ట్ర ఆంధ్రఆయుర్వేద కళాశాలయందు వైద్యవిద్యార్థి వాఙ్మయమును ననుసరించి విద్యాశిక్షణమొసంగుచు సదర్ కళాశాలను ఆంధ్రఆయుర్వేద పరిషత్తు పరీక్షలకు అనుబద్ధముచేయవలసినదిగా సదరు కళాశాల కార్యనిర్వాహకులను సభవారు కోరిరి.

బెజవాడయందు సర్వాంగశోభితమగు ఆయుర్వేదకళాశాలను త్వరలో స్థాపించుటకును, వి

—

చిలుకూరు (దేవల్ వెంకటాపురం) రథయాత్ర

చిలుకూరు (దేవల్ వెంకటాపురం జాతర బ్రహ్మోత్సవం యీ వృష నామ సంవత్సర చైత్ర శుద్ధదశమి సోమవారం ప్రారంభమై చైత్ర శుద్ధ పూర్ణిమ శుక్రవారం రథోత్సవము, చైత్ర బ॥ ౨ ఆదివారం చక్రతీర్థం (అవభృథోత్సవము) జరుగుచుండి భక్తులందరువచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములను స్వీకరించి కృతార్థులు కాగలరు పరిగి వికారాబాదుకుపోవు బాటలో హిమాయతునగర్ అనే గ్రామమునకు ౧ మైలు దూరములో చిలుకూరు దేవాలయము కలదు ఉదయం ౧౦ గంటలకు సాయంకాలం ౪ గంటలకును పరిగి వికారాబాదు మోటర్ సర్వీసు కలదు, దేవాలయమువరకు మంచిరోడ్డు ఉన్నది,

ఇట్లు

విద్వాన్ చిలుకూరు మా. వెంకటరాఘవాచార్యులు

గద్వాలసంస్థాన ధర్మాధికారి

శ్రీ కార్యకర్త శ్రీ ఆహోబిలమఠం

—

పఠేలుఖూనీ

—

హైదరాబాదు (దక్కన్) ఏప్రిల్

ప్రభుత్వ ప్రకటన శాఖవారిట్లు తెలుపుచున్నారు:—

బీదుజిల్లాలో పత్తర్వాలా అనే గ్రామములో ఒక భూమికొరకై గ్రామస్థులకున్ను అచ్చటి రోహిలాలకున్ను యిరువైయేండ్లనుండి తగవు జరుగుచుండినది గ్రామస్థుల పక్షము పఠేలు వహించినాడు. తుదకు పరిస్థితులు విషమించినవి రోహిలాలు పఠేలును తుపాకితో కాల్చిచంపినారు. పఠేలు బంధువులు ఈ వార్తవిని రోహిలాల మీదికిపోయిరి, రోహిలాలు పఠేలు బంధువులను కూడ తుపాకులతో కాల్చిరి అందు అదేక్షణమే యిద్దరుచచ్చిరని వార్తవచ్చినది. మూడవవాడు ప్రాణాపాయస్థితిలో ఉన్నాడు. జిలా పోలీసు అధికారికి సంగతి తెలిసినవెంటనే ౫ మంది రోహిలాలను అరెస్టు చేసినారు.

—

హైదరాబాదు ప్రభుత్వము వారి ౨౦ లక్షల దానము.

—

హైదరాబాదు-ద, ఏప్రెల్ ౧

యుద్ధనావల సహాయార్థమై హైదరాబాదు ప్రభుత్వము వారు ౨౦ లక్షల దానము చేసినందులకు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారికిని హె. ఏ. వైస్రాయిగారికిని పరస్పరాభినందన సందేశములీ క్రిందివిధముగా నడిచినవి.

“అట్లాంటిక్ సముద్రములో జరుగుచున్న యుద్ధప్రాముఖ్యతను గమనించి నా ప్రభుత్వపక్షమున ౨౦ లక్షలు మీకిచ్చుచున్నాము. ఈ పైకముతో నిర్మింపబడు నావను “హైదరాబాదు నావ” అను నామకరణం చేయవలెను” “అని మ. ఘ. వ. నిజాం ప్రభుత్వములో వారు హి. ఎ. వైస్రాయి గారికి వ్రాసినారు అందుపై వైస్రాయి బహద్దరుగారిట్లు ప్రత్యుత్తర మిచ్చినారు. “సేమతిక్షణమే చక్రవర్తి ప్రభుత్వానికి తంతీద్వారా తమ సహాయమును గురించి తెలిపినాను హైదరాబాదు ఇదివరలో చాలా సహాయముచేసినది. దానినుసరించి మరల ఇప్పుడు చేసిన ఈ సహాయమునకై బ్రిటనులోని జనులు అత్యంత కృతజ్ఞులైయున్నారు,

—

రాశములను సంపాదించుటకును తీర్మానించిరి

సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ కు నామినేటుచేయబోవు స్థానములలో, నిజాం రాష్ట్రముతరఫున హైదరాబాదు వాస్తవ్యులు, ఆయుర్వేదకళాశాల ప్రిన్సిపాలు అగు ఆయుర్వేదాచార్య పండిత వేదాల తిరుమల వెంకటరామానుజస్వామిగారిని నామినేటుచేయుటకు సభవారు ప్రభుత్వము వారిని కోరిరి.

ఈ సంవత్సరము జరిగిన సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ ఎన్నికలయందు మహాసభకు ఎన్నుకొనబడిన శ్రీ డాక్టర్ ఆచంట లక్ష్మీపతి గారు, శ్రీమాన్ కవిరాజ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యుల గారు, శ్రీ టి యార్ దాసు గారు శ్రీమతి ముడుంబ లక్ష్మీదేవి గారు, శ్రీ డా॥ ముదిగొండ రామకోటేశ్వరరావు గారు. డా॥ నారాయణ కేశవాచార్యుల గారు, ఎ సుబ్రహ్మణ్యం గారలకు సభవారు అభినందించిరి

—

ఏకపాక్షికములైన ప్రభుత్వోద్యోగుల సంఘాలు

—

ఇండియా ప్రభుత్వమువారి అనంగీకారము

—

మార్చి ౨౫వ తేదిన క్రొత్తఢిల్లీలో అసెంబ్లీ సమావేశంలో హెచ్. ఎం. అబ్దుల్లా గారు అన్నిమతాలవారును చేరుటకు హక్కు ఉండే ప్రభుత్వోద్యోగుల సంఘాలను తప్ప. వేర్వేరుగా ఒక్కొక్క మతపువారలు మాత్రమే చేరుటకు హక్కుండు ప్రభుత్వోద్యోగుల సంఘాలను ఇండియా ప్రభుత్వమువారు ఆమోదించకుండు ఆచారమును వదలుకొనవలెనని కోరు ఒక తీర్మానమును ప్రతిపాదించగా దానిని ఆక్షేపించుచు ఎన్. ఎం. జోషి. పి. ఎన్. గ్రిఫిత్, జమ్నాదాస్ మెహతా, ఆసీ, ఎల్-కె. మైత్రా గారలు ఈ తీర్మానమును ప్రభుత్వమువారామోదించుచో మతభేదవివాదాలు ప్రభుత్వోద్యోగులలోకూడ ప్రవేశించి ఆ ఉద్యోగాలపనులు అందరికిని న్యాయంగాసాగక, ప్రజలకే అనర్థము కలుగునని. జి. బి. నరాంగు, అబ్దుల్ హలీం ఘజ్నవీ గారు ముసల్మానుల పక్షాన వాదించుచు అన్నికులాల వారును కలిసిన ప్రభుత్వోద్యోగుల సంఘాలలో ముసల్మానులు చేరుటవల్ల వారిమాట సాగుటలేనందువల్ల ముసల్మానులు వేరే సంఘాలను ఏర్పాటుచేసుకొన జూచుచున్నారనిరి—

ఈ విషయంలో ఇండియా ప్రభుత్వ వైఖరిని హోంమంత్రి సర్ రెజినాల్డు మాక్స్వెల్ గారు స్పష్టపరచుచు ఒకరకపు ప్రభుత్వానికి సంబంధించిన శాఖలో ఉద్యోగులందరికిని ఉపయోగించునట్లు సంఘములను ఏర్పరచినచో వాటికి అమోదించెదమని ప్రభుత్వమువారు ౧౯౨౦లో నిర్ణయించియుండిరనిరి—౧౯౩౭లో ఈ సిద్ధాంతము బలపరచబడినది—వేర్వేరు మతాలవారిగా ఉద్యోగుల సంఘాలను ఏర్పరచుటవల్ల ప్రభుత్వముగాని, ఇతర యజమానులుగాని ఒక సంఘంవారిపై మరొక సంఘంవారిని పోటీగాపెట్టుట కవకాశము ఉండుననియు, దానివల్ల అన్ని సంఘాలవారికిని అనర్థమే కనియు మాక్స్వెలుగారు చెప్పిరి— ఉద్యోగాలకు సంబంధించనపరిస్థితులు ముసల్మానులకైనను హిందువులకైనను సమానమేననియు అందువల్ల అన్ని మతాలవారలుచేరిన సంఘాలైనను అన్ని మతాలవారి క్షేమంకొరకు ప్రయత్నించినచో వాటి సభ్యుల సంఖ్య తగ్గుతుందనే భయం వాటి కుండగలదనియు మాక్స్వెల్ గారనిరి— ప్రత్యేక మతాలవారిగా సంఘాలేర్పడవలసిన అవసరమున్నచో క్రొత్త ఉద్యోగుల నియామకాలను గురించియు, క్రింది ఉద్యోగులను పైపదవులకు పంపించుటను గురించియు కలిపోలిచ్చుటకేగదా అని, మాక్స్వెల్ గారడిగిరి, ఈ రెండు విషయాలలోను ప్రభుత్వం వారు ఉద్యోగులనడిగి చేసేదిలేదనిరి—ప్రత్యేక మతములవారిగా సంఘాలు ఏర్పడినచో ప్రభుత్వోద్యోగులు వాటిలో చేరరాదను ఆటంకమును ఇండియా ప్రభుత్వమువారు పెట్టియుండలేదనియు, కాని అట్టి సంఘాలను ప్రభుత్వమువారు మాత్రము ఒప్పుకొనరనియు హోం మంత్రిగారు చెప్పిరి—

తీర్మానముపై ఓట్లు గైకొనగా అనుకూలంగా ౧౭, ప్రతికూలంగా ౪౭ ఓట్లు వచ్చినవి. అందుచే తీర్మానము త్రోసివేయబడినట్లు ప్రకటించబడినది.

—

ప్రకటన

కాచిగూడ సమీపమున అంబరుపేటకుపోయే సడకుపయిన స్మశానము మరియు కమేలాకుఎదురున వుండబడే యిల్లు నెం. (౬౮౯ నుండి ౯౯ర) అలీపుర్ తిగ ఇది నేను మోర రంగయ్యగారి భార్య అయిన మోర తుల్జమ్మగారితో నగదు రొక్కముకు కొనుచున్నాను. బయానా కూడ యిచ్చి వేయబడినది కనుక యిట్టి విక్రయమునందు ఎవరికేని యేలాటి ఆక్షేపణయున్నను యీ ప్రకటనచేసిన (౮) రోజులలోపల తమతమ ఆక్షేపణలను నాకు తెలుపగలరు. లేనియెడల తదుపరి బాజాబితా రిజిష్టరీ చేయించుకోబడును. అప్పుడు యెవ్వరికిని యేలాటి సంబంధము ఇట్టి యింటిపయిన వుండనేరదు.

కే. నర్సయ్య వల్దు రాజారాం నివాసము పయిన వివరించిన యింటి యందు వుండును.

నగరం జిల్లా ఆంధ్రజన ఘకార్యకారిణీసభ

కరీంనగరము

౨౨-౬-౫౦ ఫ. నాడు కరీంనగరములో శ్రీ బొల్లంపల్లి వెంకటరామారావుగారి అధ్యక్షత లో జిల్లాసంఘ కార్యకారిణీసభ జరిగింది. ౧౧గురు కార్యకారిణీసభ్యులలో ఈక్రింది 8గురు సభ్యులు హాజరైరి. శ్రీయుత బొల్లంపల్లి వెంకటరామా రావు (అధ్యక్షులు), ఆదిపూడి లక్ష్మీనరసింహం, బద్దం ఎల్లారెడ్డి, గడ్డం రాఘవరెడ్డి, దామోదర రావు, యస్ భూపతిరెడ్డి, కే. వి. రంగారావు గారలు.

ఎనిమిదవ ఆంధ్రమహాసభకు శ్రీరావినారాయ ణరెడ్డిగారిని అధ్యక్షులుగా ఎన్నుకొనుటకు ఏకగ్రీ వముగా తీర్మానించబడినది. ఈక్రింది తీర్మానాలు గూడ ఆమోదించబడినవి.

"తెలంగాణాలో వారకంథారాలు ఎక్కు వగానుండుటవల్లను, ఆర్థికమాంద్యమువల్లను ప్ర భుత్వంవారు గతరెండుసంవత్సరాలలో వార్కాం తకీభూములకు మూడుఆణాలు మాఫీయుప్రసాదిం చినారు. ఈసంవత్సరం వార్కాం తకీభూములను ఇతరజిల్లాలలో రెండణాలమాఫీయిచ్చినను కరీం నగరంజిల్లా ప్రత్యేకపరిస్థితులననుసరించి ఈజిల్లా లో మూడుఆణాలమాఫీ ప్రసాదించబడి అమలు చేయబడినది కాని ఆబీలో నేక్యముకాని వా ర్కాం తాబీఏక్ఫసలా తాబీభూములకు మైమాఫీ యాజ్ఞలుఅనువర్తింపజేయబడుటలేదని తెలియవ చ్చినది. కరీంనగరంజిల్లాలో ఈసంవత్సరముపం టలేవియుపండక రైతులస్థితి చాలఘోరంగాను న్నది. కింటకైమైమాఫీని వార్కాం ఏక్ఫసలా తాబీభూములకుఅనువర్తింపజేయుటకు ఆజ్ఞలుగా వించవలయునని ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

"గతసంవత్సరము క్షామకారణమున ఈజిల్లా లోచేయబడిన బరాయిందారీ మను ఈసంవత్స రము ప్రసానకిస్తులో వసూలుచేయబడుటచేత రై తిస్తును చెల్లించుటలో మైరుపంటలులేక ప్రజలకుక లిగిన ఇబ్బందులనుగమనించి ప్రభుత్వమువారు తత్క్షణమే బరాయిందావసూలు వాయిదేయుటయే గాక వసూలైనబరాయింజాదీమును గూడ ఈసంవ త్సరపు రబ్బీ. తాబీకిస్తులలోను, ౧౩౫౧ ఫ. లోనిప్రసానకిస్తులోను మజిరాపెట్టవలయునని ఆజ్ఞలుప్రసాదించి రైతులకష్టములను నివారణచేసి నందుకు ఈసభవారు ప్రభుత్వంవారికి హృదయ పూర్వక కృతజ్ఞతను ప్రకటించుచున్నారు".

పన్నులహెచ్చింపు

మహబూబునగరం, అర్దిబెహెస్తు ౨౨

ఇళ్లాడిపన్నులు అయిదు సంవత్సరములకు పూర్వము ఒకసారి రివిజను గావించి ముందటిక న్న రెండంతలుఎక్కువజేసిరి, ఇండ్లుకొంచి మడి గెలుకొని పునర్నిర్మాణముకూలేదు. ఇంకాపె క్కువకట్టించలేదు. వాటికేమరలపన్ను హెచ్చిం చి వసూలుచేసిరి. మూడుసంవత్సరములతర్వాత మరలరివిజను చేసి ఒకటికిరెండంతలు, మూడంత లుఎక్కువచేసినారు. ఈపన్ను ఇండ్లుకూలియ తునుబట్టికేసినారా లేక ఇండ్లలోనున్నవారిబా డుగమొత్తవేసిరో తెలియకున్నది. ఇంటిపన్ను ఒ కమాసపుబాడుగకన్న ఎక్కువతీసుకొనడము అ న్యాయమే

ఈరివిజను ఎవరికి తెలుపలేదుసరిగదా ఈరీతి గాపన్నులు ఎక్కువచేయబడినవని చాటించను కూడలేదు. ఇప్పుడుదరఖాస్తుపెట్టుకొనుచున్నను వాటినిసూచిచూడినట్లు అధికారులు ప్రవర్తించు చున్నారు. ఈపన్నులుచాలావరకు హిందువులకే రెండు౧సారు మూడంతలుగావింపబడినవి, 'ఎవనికి వాడేయమువాతీరో' యున్నట్లు ఇచ్చటహిందు లోకల్ ఫండుకమిటిమెంబర్లు వారిట్టిపా టుకొనవమేసరిపోవును. ఇతరటీదప్రజలు ఈరీతి గాపన్నులనుకట్టలేక బాధపడుచుండుట వారికే మితెలియును. ఈపట్టినుఫండు ఎక్కువవసూలుచే సి లోకల్ ఫండుఅమలా ఎక్కువచేసినారేకాని ప్రజలకుసౌకర్యమైనపనులు ఏమియుజరుగలేదు. పన్నులుసైతము సరిగా ప్రతిసంవత్సరము ఇచ్చుటీ దహిందువులతో కే జులుముచేసి వసూలుచేయు చున్నారు. ఇచ్చుటకువీలులేనివారి ఇండ్లలోతలు పుల నా లీసుచున్నారేకాని ప్రతిసంవత్సరము సరిగా యివ్వక బకాయిలుపడ్డవారితో వసూలుచేయు మెంగపురుష దేశేను, బకనికిలోదుగా మరొక డు బిల్ కలెక్టర్ వసూలుకువెళ్లేయప్పుడు ఇద్దరు బిల్ కలెక్టరు, దారోగా ఇన్ స్పెక్టర్, సిపాయిలుపే ష్కారు ఇతరులుందురు. వచ్చేవారందరు టీద లనుపీడించి, పంచనామాలుచేసి, తలుపులుతీసివే సి, కూళోద్రిచేసి వసూలుచేయువారేకాని వ సతిని గ్రహించి, న్యాయవిచక్షణతో వసూలుచే యువారు లేదు.

పన్నులుఎక్కువలెయినందున సాహుకార్లు,త దితరులు మాచేదారికి మాల్గుజారికివనతిస్తృతము లి చ్చుకొనుచున్నారు

ఇట్లు

ప్రజాసేవకుడు

పిండారి దండగాలు

తాటికొయుల, మార్చి ౨౮

ఈరోజు ఉదయాన ఒక పఠానుయువకుడు మాగ్రామంవచ్చి గ్రామపటేలుపట్వారీలనుండాలి పించమంటు, ఖలకంతం చేయ మొదలు పెట్టాడు. పటేల్లు ఊరిక్షితులుసరిగాలేవని జవాబుచెప్పగానే, ప్రతిఊళ్లువ సాలుచేసుకో. టానికి సర్కారిహుకు ముఉన్నదని బెదిరించి, అప్పటికూడమాటాడకపో తే, మేముఅయిపుసరకలమందియిస్తే వాళ్ళకుభో జనవసతులుకల్పించాలని మేమువచ్చినతరువాత రుద్రిలాభములేగని, మేముచాల చెడ్డవాళ్ళము రమే మోఅన్నాడు.

తీరాసమయముమీద నేనుపోయి అతనిపని మంచిదికాదనివాదించితే ఎత్తుకపా తాననిగుద్దిర చేసాడు చుట్టుమూగిచూస్తున్న ఊరివాళ్లంత తెల్ల ముఖాలేశారు. ఇందరికి ప్రాణాలు లేచిపోయి నాయి. నా నాబోధలుపడి ఉదకుడయోరిధముగా అతన్ని సాగనంపాను, ఏమీ తెలియని గ్రామస్థుల మీదపడివిచ్చలవిడిగా దోచుకుంటూ అంటె అ డిగేవాడుమయినుడా? తీరపా య్యేటప్పుడు పట్వారితో ౫౫ రూపాయలుయిచ్చినట్లు బల వంతముగ వ్రాయించుకపోయినాడు. ఆకోగిదము క్కువారినొల్లో మూయిండి వాళ్ళముబొంగతీస్తాను. ఇట్లాఎన్నో కాగితాలు సర్కారిహుకుములని నా మమాయించాడు. పతిఊళ్ళ మార్లు యేబయిన చంవాలు గంటలోవసూలౌతున్నాయి ఇదిపాగి చాటనకవబడినబండ్లు బలవంతముగా లాగుకొని యెట్టితీసుకుంటున్నారు. ఈవిధమైనబండ్లు ౧౫ వాళ్ళదగ్గరప్రస్తుతేమున్నవి. వాళ్ళుయిప్పుడు హా నుమకొండనుండి హైదరాబాదుదిక్కు పోతు న్నారు. రోడ్డుపొడుగునయున్న పల్లెలన్ని వాళ్ళ చకానికిగురియైతున్నాయి ప్రభుత్వమువానికి ఈతబేదనవినబడుతుందో లేదో

సుద్దపల్లి రామారావు,

ఈరానీలరాక అక్రమవసూళ్లు

సిరిసిల్ల, అర్దిబెహెస్తు ౨౧

తామూరు సిరిసిల్లఅతిసమీపగ్రామము. నేను న్న సిరిసిల్లకు ఈరానీలువచ్చియుండినపుడు ౩౦ టెంటికి టీదరైతులవద్ద వ్యవసాయకూలీలవద్ద,వ డ్లకమ్మర,కుమ్మరివాండ్లవద్ద వెకంవసూలుచేయు చున్నారు. ఇదేమీపన్నయ్యాఅంటె, సర్కారి హుకుంఅనుచున్నారు, టీదహరిజనులవద్దకూడపై కమువసూలుచేయుచున్నారు. ఈగ్రామముభూ ములు చౌళ్ళు,బొగడలు దుబ్బలు.గెర్రెలు గత మూడువత్సరములనుండి పంటలుపూర్తిగాబోయి ప్రతికూలముగ బాధపడుచుండ. టీదలవద్ద ఇట్టిఅక్ర మవసూలుచేయుట కడుశోచనీయము దయామ యులగు ప్రభుత్వమువారు తగుచర్యతీసుకొని టీ దలకష్టములనుబాపెదరుగాత, ఇట్లు

యస్. భూపతిరెడ్డి

ఆంధ్రఆర్గనైజర్, సిరిసిల్ల తాలూకా

జమాబందిఅక్రమదండుగల తప్పించుకొనుమార్గము

కరీంనగరం జిల్లారైతులకొకవిజ్ఞప్తి

రైతుసోదరులారా!

జమాబందిసమీపించుచున్నది. ఖవాయిదుబం దోబస్తులో పొందుపర్చిన పటేలుపట్వారీలు, గిర్దా వర్లు తప్పుడుపహాణిలమూలమున రైతులకు అక్ర మదండుగులుసంభవించనున్నవి. నాజంజమాబం దిపహాణిమంజూరీపూర్వము తగినకట్టుదిట్టములుచే సుకొనగలరు. ఈపైకూడ అక్రమపంచులు సం భవించినా తక్షణమే ఫయిసలపట్టీకస్లుతీసుకొ ని టపాద్వార శ్రీబొల్లంపల్లి వెంకటరామా రావుగారు బి.ఏ.ఎల్.ఎల్.బి హైకోర్టువకీలు (కరీంనగరం) గారికి టోకస్లీపైకముయుక్తంపంపిం చగలరు, పకోలమునకుపంపించకున్న, యిల్లా హాంకులు తొందరగా జారీకానేరవు. మొకద్దం పటువారీలు వసూలురకంకోరకు బాధించెదరు. శ్రీవకీలుగారు ఆర్థికమాంద్యముచే, కటువుకా లముచే, తెగుళ్లవలనపంటలుచెడి బాధపడు చున్న కరీంనగరంజిల్లారైతులపై కరుణతలచి ఉ చితముగపనిచేయుచున్నారు, జమాబందిమురాఫా లు ఆఖరతకీక్వత్తెకీతియకపోయి విపరీతముగ నె హున్న తొనఖచ్చి వస్టములపాలు గాకుండని హె చ్చరించుచున్నాను "గోలకొండపత్రిక" తెప్పిం చుకొనుప్రతిగ్రామమునకు ఈవార్త తెలియునుగా న, ఈవార్త తెలిసినప్రతిరైతు ఇతరులకుతెలిపి అందరు లాభముపొందగలరనిదృఢము గానమ్ము మన్నాను. ఇట్లు శ్రేయోభిలాషి

యస్. భూపతిరెడ్డి

కరీంనగరంజిల్లా

ఆంధ్రజనసంఘ కార్యకారిణీసభ్యుడు

శివాలయపు బావి నీటి వివాదము

మహబూబునగరం, అర్దిబెహెస్తు ౨౨

ఈగ్రామము వెలుపల ఒక పెద్ద శివాలయము గలదు, ఈదేవాలయపు వెనుకభాగములో కొం చెముదూరముపై కొందరుమహమ్మదీయులు గుడి సెలువేసుకొన్నారు. వీరికికొంచముదూరంగా దే వాలయము ప్రక్కప్రదేశములో ఒక పెద్దబావి యున్నది దానినీరుత్రాగుటకు చాలా శ్రేష్ఠమైన దేకాని వీరుఏఅభిలాషతోనో తెలియదు గుడిలో నుండుబావిలోను చేదుడుబావి నీరు జనాన స్త్రీల తో తెప్పించుచున్నారు. దేవాలయమునకు ఇతర మతస్థులురావీలులేదని ఒకమహనీయుడువారించి కొందుమూడురోజులవరకు వారిని ఆపెను. కాని నిన్న కొందరుమహమ్మదీయులు లాఠీ, కల్యారు మొదలగుపరికరములతోవచ్చి బెదిరించగాఅతడు విడిచిపెట్టెను. అచ్చట కొందరువారుండియు ఏమియుచేయలేకపోయిరి. ఈజిల్లా హిందూప్రజా మండలిఅధ్యక్షులవారగు శ్రీ వెంకటనారాయణ రావువకీలుగారికి ఈసంగతిని వారియుద్దే తెల్పు కొనెను, ఇందుకు చేయునదేమని ఊరకుండిరట. ఆదేవార్త ఒక ఆంధ్రనాయకునితో తెలుప తహశీ లుదారుగారికి వినతిపత్రమువ్రాసిఇచ్చిరట. అత డు వినతిపత్రమివ్వక పోలీసుఅమీనుగారితో చె ప్పగా, జెమదారునుపిలచి ఈసంగతి యేమిటో తెలుసుక రావలసినదని పంపగా అతడువచ్చి వీరి నిరాజీచేయించి వెళ్లిపోయిరట.

ఇట్లు

దైవభక్తుడు

కృతయుగ ప్రారంభము

కలియుగ సమాప్తి

వీరభోగవసంతరాయ డవతరించెను.

1-8-43 సంవత్సరమున గం|| 12-45 నిమిషములకు సూర్యగ్రహాణం దీనితోనే కృతయుగ ప్రారంభమగును. కలియుగ ప్రథమపాదమని సంకల్పమునందు చెప్పుటతప్పు. ఇప్పుడు కలి యుగము నాలగవపాదము జరుగుచున్నది. వేదవేదాంగ పురాణేతిహాసములలో ప్రమాణములతో సవిస్తరముగా శ్రీపండిత గోపాలకృష్ణ శెడిగోలత్తాయ గారిచే గణితము చేయబడినది. కలికిధగవాను డు శంభళగ్రామమున అవతరించుట ఆయన ఏమిచేయుచున్నది, ముందుచర్య రొట్టెతో యుగమా ర్పునగును. ప్రపంచమునందు ఏమిజరుగునో, వ్యాసులు తెలిపిన కలిచర్య లెట్టివో, గాంధిమహాత్ముని శక్తి ... ఎప్పుడుపక్వమగునో సూ ర్యబింబమున తూట్లుపడుటకు హేతువేమిటో అనుభవజ్ఞానముతో విచిత్రసంఘటనలతో యూపండి తుడు వ్రాసినపుస్తకమునే కొని చదవండి.

మీరు ఈపుస్తకమును కొనేటప్పుడు శ్రీపండితగోపాలకృష్ణశెడి గోలత్తాయ గారువ్రాసిన పు స్తకమని అడుగవలెను. ఇది నూడవకూర్పు. ఇదిరెండుగుర్తు, నకిలుపుస్తకములు అమ్ముచున్నారు. గమ నించవలెను,

1షిల్లింగు బి. జి. వెల 0-6-0 హాలి 0-7-0

వలయువారు:— చందానారాయణశెట్టి

బుక్ సెల్లర్ చార్ కమాన్, హైదరాబాదు (దక్కన్)

మహా భృంగామలక తైలము

మహా భృంగామలక తైలముతో అభ్యంజనము చేసినను, నశ్యముచేసినను, కండ్ల మంటలు, నీరుగారుట, కంటిమైల, చెవిలో గాడ్పులు, ఉష్ణాధిక్యముచే నిద్రలేమి, అపస్మారము, వాతము లు, రక్త పిత్తము, కాళ్లు చేతులు మంటలు, శమింపజేసి, వెంటుకలను పట్టుకుచ్చువలె పెంచును.

మహారు 30 చుక్కలు తలకు, 30 చుక్కలు తాగుటకు మర్దన చేయవలెను. అంతకెక్కువ వాడరాదు.

స్టేట్ డ్రైవు 4 ఔన్సుల సీసా రు 1-0-0

ఆలత్యర పాకెట్లు ...

...మాత్రమే గలవు. కొను కల్వమ్మన్న

గ్రే. మహాలింగప్ప,

400 మార్కెటువీధి, సికింద్రా - N. SR బాదు

చర్మబాధలకన్నిటికి లెమ్మోగ్రాస్ తైలము

మొటిమలు, చిడుము, ఏనుగుగజ్జి, తామరు దురద, చుండు, గడ్డలు మొదలైనచర్మవ్యాధుల న్నిటికి లెమ్మోగ్రాస్ అమోఘమై పనిచేస్తుం దని అందరు ఒప్పుకుంటారు. యింతేగాక, కాలినపుండ్లు కోతలు కురుపులకు వెంటనే ఉప శమనమిస్తుంది, యిది ప్రతియింట్లో తప్పక వుండ వలసిన అవసరమున్నది- ఏలనన దాని అవసర మెప్పుడుకల్గుతుందో మీరుచెప్పజాలరు. పెద్ద మందులదుకాణములన్నిటిలోను రు 1/4/- కు దొరుకుతుంది.

స్టాకిస్టు: సయ్యద్ అబ్దుల్ రజాక్ అండు కో, ఇక్లీక్ అండు కో, మొదలైనవి. యుద్ధానికిముందు విలాయతుదేశమునుండి కొనబడినది.

చెవుడు

శాస్త్రీయమైన అద్భుత ఔషధము

మా "బధిరతాహారక" మందు చెవులకుసంబంధించిన చీముకా రుట, కట్టివేసినట్లుండుట, ధ్వనులు, దురద, లోనిపొరలుచెడుట, చె వుడు, పూర్తిగాగాని, కొంతగాని, జలుబు, జ్వర ము, క్వయినా అధికముగావాడుటవల్ల చెముడు, మొదలగువాటికన్నిటికి త్వరలో గుణమిచ్చును. వెయ్యిలమంది దీనినివాడి అద్భుతమైన గుణమును పొందియున్నారు గుణములేనిచో పైకమువా పసు యివ్వబడును. రు 2/-

ఆరోగ్యసదన్

మర్గా కెమిస్ట్రీట్ - బొంబాయి.

బలహీనమైన బిడ్డలకు

డాంగ్రే

బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను, ఆరోగ్యము నిచ్చును

ఈశ్వరఫార్మసి పి. 127బి. మద్రాసు

గనోక్యూల్ సీసా ౧కి రు 2-8-0 — మూత్రము మంట, చురుకు, సెగ మొదలగు రోగములను ఎంతటిదిగానున్నను, పురుషులకైనను, స్త్రీలకైనను తప్పక గుణపరచును.

కుముద సీసా౧కి రు 1-14-0 — ఋతుశూల ఋతువు సరిగాకాకపోవుట, తెల్ల కుసుమ, ఎఱ్ఱకుసుమ, మొదలగు స్త్రీలగర్భాశయ వ్యాధులను గుణపరచును.

రత్నపురుష లేహ్యాం డబ్బీ ౧కి 1—4—0 — శుక్లనష్టము, స్వప్నస్ఖలనము, నరములబ లహీనత, మలబద్ధకము, తగ్గించి కండపుష్టి బల ము, రక్తము, వీర్యమునువృద్ధిచేయును.

ఏజన్సీ:—3168కింగ్స్వే, సికిందరాబాదు.

గోలకొండపత్రిక

వృషనామసం॥ర చైత్ర శు॥ ౯

గురువారము

వాగ్బంధనము

గష్తీ ౫౩ కు కలిగిన అపఖ్యాతి మరేగష్తీకిని కలిగియుండలేదు. కొన్ని యేండ్లు నిజాంరాష్ట్ర ప్రజలు ఆందోళన చేసిన తర్వాత ప్రభుత్వమువారు దానిని మార్చి క్రొత్త నిబంధనలు చేసిరి. కాని యీసప్కథలోని కోయ్యకు బదులుగా కప్పలకు కొంగ దొరికినట్లుగా క్రొత్త నిబంధనలు మరింత తీవ్రరూపము నుదాల్చెను. మరల ఆందోళనము జరుగుచునేయుండెను. ఇంతలో సత్యాగ్రహము వివిధరూపములతో రాష్ట్రమందు జరిగెను. అది ముగియగానే "రాజ్యాంగ సంస్కరణములు" అనుపేర క్రొత్తమార్పులు ప్రభుత్వమువారిచే ప్రకటింపబడెను. వాటిని ప్రకటించుచు మన పూజ్య పరిపాలకులైన మ. ఘ. వ. నిజాంప్రభువుగారు బహిరంగ సభలవిషయమై ఈ విధమైన ఫర్మానును తమ ప్రియమైన ప్రజలకు తెలియపరచిరి.

> "బాధ్యతతోకూడిన స్వతంత్రాభిప్రాయ ప్రచారమును బాధ్యతతోకూడిన సభారంగ స్థానమును చాల విలువ గలిగినట్టివి. సభల విషయములో ఇప్పుడు వర్తించుచున్న నియమావళి తొలగింపదగినది. ఇకముందు సభల చేయువారు అనుమతిని పొంద నవసరము లేదు. స్థానికాధికారికి సభ జరుగుచున్నదని మాత్రము తెలుపుట చాలును. అసభ స్థానికాధికారి అభిప్రాయములో శాంతి భంగము లేక ప్రజావిశ్వేషము లేక రాజద్రోహమును పురికొల్పునదిగా నుండినచో కాని దానిని నిరోధించరాదు. నిరోధించిన పక్షమున అధికారిచర్యను పై అధికారులవద్ద పునర్విమర్శకు పెట్టవచ్చును."

ఈఫర్మాను రాజ్యాంగ సంస్కరణములతోపాటు ౧౭ జులై ౧౯౩౯ నాడు ప్రసాదితమయ్యెను. తర్వాత ౯ అక్టోబరు ౧౯౩౯నాడు ప్రభుత్వమువారు కొన్ని సంశయములను నివారించుటకై తమ ఉద్దేశములను ఒకప్రకటన రూపముగా ప్రకటించిరి. అందు బహిరంగ సభలవిషయమై యిట్లు ప్రకటనచేసిరి.

> "మతసంబంధమైన సభలవిషయములో నిబంధనలు చాల ఉదారముగా నిర్ణయింపబడినవి. ఒక ఆవరణములోపల మతసభలను చేసుకొనినట్లయిన ఆసభలను చేయువారు తాము సభలను చేయుచున్నామని అయినను ప్రభుత్వాధికారులకు తెలుపవలసిన పనిలేదు."

ఇట్లనుటచేత ఇతర బహిరంగసభలకు కేవలము అధికారికి తెలుపవలసినదనియు సభకు అనుమతి ఇవ్వవలసినదని ప్రార్థింప నవసరములేదనియు విశదమగుచున్నది. ఫర్మానులోని ఉద్దేశముకూడ ఆవిధానమునే స్పష్టపరచియున్నది.

ఇట్లు రెండేండ్ల క్రిందటనే బహిరంగసభల విషయములో హైద్రాబాద్ ప్రభుత్వమువా రవలంబించదలచిన పద్ధతి స్పష్టమైయున్నను ప్రభుత్వమువారి ఆదేశములకును పూజ్యప్రభువులైన మహోన్నత వహించిన నిజాంప్రభువుగారి ఆజ్ఞలకును విరుద్ధముగ కొన్నికొన్ని జిల్లాస్థలాలలోను హైదరాబాదు నగరములోను సభలను అధికారులు ఆపివేయించుట యీరెండేండ్లనుండి అనేకపర్యాయములు వార్తలు వచ్చుచునేయున్నవి. కొన్ని సందర్భములలో కొన్ని ప్రదేశాలలో హిందూ ముస్లింకలహాలు సంఘటించియుండినప్పుడు ఆవాతావరణములో సభలను ఆపివేయుటలో అర్థమున్నది. కాని అట్టివాతావరణము లేని తావులలోను సమయములతోను సభలను ఆపివేయించుట లేక సెలవిచ్చుటలేదని తెలుపుట లేక సెలవిచ్చినను ఇయ్యనిదానితో సమానముగా చేయుట లేక ఇయ్యనిదానికన్నను తక్కువదర్జాకు తెచ్చి గౌరవ మర్యాదలులేని సంఘములు మాత్రమే ఒప్పుకొనునట్టి షరతులతో సెలవును ప్రసాదించుట సరియైన పద్ధతికానేరదు.

ఇదేనెలలో సుమారు ౨౦ దినాల క్రిందట వరంగల్ జిల్లాయొక్క ద్వితీయాంధ్రజనసభను చేయుటకు జిల్లాసంఘమువారు నిశ్చయించి చాలా ముందుగానే జిల్లాఅధికారికి అనుమతిని ప్రసాదించుటకై విజ్ఞప్తి చేసికొనియుండిరి. తప్పకుండా సెలవు పూర్వమువలెనే దొరుకును కదాయని సభవారు సుమారు ౧౦౦౦ రూపాయీలవరకు వ్యయముచేసి రాత్రింబవళ్లు నిద్రయనక ఆకలియనక కష్టించి నిర్మించి అలంకరించి భోజనాది సంభారములను కూర్చి అంతయు సిద్ధము చేసియుండిరని వరంగల్ ద్వితీయాంధ్ర మహాసభాధ్యక్షులు కొన్ని ఉద్ఘాపత్రికలలో ప్రకటనచేసియుండిరి- (మాకా ప్రకటన పంపనందున అది మాపత్రికలో ప్రకటితముకాలేదు.) వివిధ స్థలాలనుండి రైలు, మోటారు వ్యయములను భరించి అనేక జనులువచ్చి యుండిరనియు ప్రకటించిరి. స్వీయ ప్రయాసలు ఆహ్వానసంఘమువారికే కాక ప్రేక్షకులకు, స్వయం సేవకులకు తదితరజనులకు కలిగెను. తుదకు పర్యవసాన మేమనగా సభజరుగుటకు "కొన్ని గంటలకు ముందు" జిల్లాతాలూక్దారుగారు సభకు అనుమతి పత్రమును పంపినారు. అయితే సభను నడుపువారు సభను ఆపివేసిరి.

కారణ మేమనగా అనుమతివచ్చినదన్నమాటేకాని ఆయనుమతిలో ఈ క్రింది షరతులు చేర్చబడియుండెనట.

౧. సభలోని కాబోవు తీర్మానాలను, సభాధ్యక్షుల ఉపన్యాసాలప్రతులను ముందుముందుగా తాలూక్దారుగారికి పంపవలెను.

(గమనిక—సభలు—పురుషుల సభ—స్త్రీలసభ జరుగనుండెను. రెంటికి ఇవే షరతులు అని గమనింపవలెను)

౨. ఆయుపన్యాసాల యొక్కయు, తీర్మానాలయొక్కయు ఉర్దూతర్జుమా పంపవలెను

3. ఉర్దూతర్జుమా సరిగాలేనిచో దాని బాధ్యత అధ్యక్షులపైనసేకాక ఆహ్వాన సంఘాధ్యక్షులపైన కూడా ఉండగలదు.

౪. తాలూక్దారుగారు పై వాటిని విమర్శక దృష్టితో చూడగలరు. చూచి తమ కాక్షేపములుండిన యంశములను గుర్తుపెట్టి మార్పులుచేసి తిరుగాపంపుదురు. ఆమార్పులను అధ్యక్షులు అంగీకరించి అట్లే వర్తించుకొనవలెను.

మహాసభవారు పై షరతులు తమ ఆత్మగౌరవమునకు భంగకరములని సభనే ఆపివేసికొన్నారు. ఇది సరియైనపద్ధతి. గౌరవహీనమైన సభలను జరుపుటకు మూగగా ఊరకుండుట మేలు. మరియు వరంగల్ తాలూక్దారు ప్రసాదించినట్టి ఆజ్ఞనే నల్లగొండ తాలూక్దారుకూడ రెండు మాసాలక్రిందట ప్రసాదించియుండిరనియు మాకు వార్తవచ్చియుండెను.

వరంగల్ తాలూక్దారు యొక్క ఆజ్ఞవిపరీతమైనది. మ. ఘ. వ. నిజాంప్రభువుగారి ఫర్మానుకు విరుద్ధముగా ఉన్నది. ఆయాజ్ఞకూడ కొన్నిగంటలకు ముందుమాత్రమే తెలుపుటలో ఏమైన స్వారస్య మున్నదేమో ఆరహస్యము మాకు తెలియదు. మహాసభకు జనులందరును వచ్చినతర్వాత వందలకొలది వేలకొలది ద్రవ్యము నష్టమైనతర్వాత గౌరవయుకల యేసంఘముకూడ అంగీకరింపని షరతులను మోపి నామకార్థపు అనుమతి నిచ్చుటలోని సరసత మాకర్థము కాలేదు.

మన రాష్ట్రములో ప్రాథమిక స్వత్వములలో ప్రప్రథమ ప్రజాధికారమైన వాక్స్వాతంత్ర్యము పలుతావుల కొందరి అధికారుల ప్రాన్యద్పష్టిచేత నిరోధింపబడుచున్నది. ప్రభుత్వమువారిట్టివారి చర్యలను విచారించి ప్రజాస్వత్వములకు భంగము కలుగకుండునట్లుగా చేయుదురని నమ్ముచున్నాము.

"ట్రాన్‌సిల్వేనియా సమస్య పునఃపరిశీలన"

రుమేనియా ప్రధాని ఒత్తిడి

అందిన మార్చిరం

"ప్రస్తుతంఏర్పడ్డ పరిస్థితిలో రుమేనియా ఏమాత్రము సమాధానపడజాలదు. ట్రాన్సిల్వేనియా సమస్యవిషయమై తిరిగి ఆలోచనజరుపవలసినదని రుమేనియా. జర్మనీ, ఇటలీల ప్రభుత్వాలను తప్పనిసరిగాకోరవలసివుందును" అని జనరల్ ఆంటోనెస్కూ బుఖారెస్టులో పత్రికారచయితలతో వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. జనరల్ ఆంటోనెస్కూ ఇంకాఇట్లుకూడా చెప్పినట్లు తెలుపడినది "ఈసమస్య పరిష్కారమయ్యే వరకూ, యూరపులోని ఈభాగంలో శాంతి ఏర్పడజాలదు."

ప్రజలు బంగారపు వస్తువులను ఇచ్చివేయాలి

జపాను ప్రభుత్వంవారి ఉత్తర్వు

జపానుప్రజలు తమవద్ద నున్న బంగారపు వస్తువులనన్నిటిని జపానుప్రభుత్వానికి ఇచ్చివేయవలసినదని కోరబడినదట దీనికిసంబంధించిన ప్రత్యేకప్రభుత్వాజ్ఞ మార్చి ౩౧వ తేదీనుంచి అమలులోనికివస్తుందనిరి. బంగారపు ఆభరణాలను ఇచ్చివేయనివారికి ౫,౦౦౦ ఎన్ను లవరకూ జుర్మానావిధింపబడును.

నిజాంరాష్ట్ర పద్మశాలి మహాసభ

ప్రభుత్వానుమతి లభించుట

నిజాంరాష్ట్రపద్మశాలి మహాసభ మానుకోటలో జరుపుటకై వరంగల్లుజిల్లా అవ్వల్ తాలుకుదారుగారి నుండి సెలవుదొరికినది కావునకులసోదరులందరు సకాలమునకుదయచేయగలరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విధేయుడు

యం, నర్సయ్య.

ని.ప, మహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి

ఆంధ్ర దేశ పత్రికల ప్రథమ ప్రదర్శనము

శ్రీ కాశీ ధర్మారావు నాయుడుగారి అధ్యక్షత

బెజవాడ, మార్చి ౨౯:

నేడు బెజవాడలోజరిగిన ప్రథమాంధ్రదేశీయ సంపాదకమహాసభ, పత్రికాప్రదర్శనముజరిగినవి.

ప్రదర్శనమునకు ఆంధ్రదేశములోని పలుచోట్లనుండి వివిధములైనటివీ, చాలాపురాతనమైనట్టివీ అనేకపత్రికలువచ్చినవి. వాటిలో ముఖ్యముగా బొంబాయిలో ప్రచురింపబడిన "ఆంధ్రపత్రిక" వారపత్రికసంచికలు, ఆంధ్రపత్రికదైనిక పత్రికగా వెలువడినినాటి తొలిసంచిక, భారతితొలిసంచిక, ఆంధ్రపత్రిక తొలి ఉగాదిసంచిక, ప్రచురణఆపివేయబడిన ఎన్నోపత్రికలుమొదలైనవి-

ప్రార్థనానంతరం పత్రికాప్రదర్శన ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీఅన్నవరపు సుబ్బారావు గుప్తగారు తమ ఆహ్వాన సంఘోపన్యాసమును చదివిరి-

శ్రీనడింపల్లి లక్ష్మీనరసింహారావు పంతులుగారు కారణాంతరములచే రాజాలకపోయినందున వారిస్థానే ప్రదర్శనమునకు ప్రారంభోత్సవముజేయుచూ, "కాగడా" పత్రికాసంపాదకులు శ్రీకాశీ ధర్మారావునాయుడు గారు యిట్లు ఉపన్యసించిరి:-

"ఈప్రదర్శనములో ౧౮౯౦సంవత్సరములో వెలువడినపత్రికలనుండి ౧౯౪౪వరకు ప్రచురింపబడుచున్న పత్రికలు గలవు- వీటి నన్నిటినిపరిశీలించి చూచినయెడల ఈకడిసంవత్సరములలో పత్రికలనూ, పత్రికారచయితలనూ, కాలానుగుణ్యముగా ఎట్టిభిన్నములగుమార్పులను పొందినది తెలియజేయును-

ఇంతేకాకుండా రెండుమూడుసంవత్సరములు ప్రచురింపబడినతరువాత, కారణాంతరములచే కొన్ని పత్రికలుఎటుల ప్రచురణనుమానివేసినదికనపించును. వీటినిచూచిన పత్రికాపోషణవిషయ ప్రజలింకనూ ఎటులఆదరణనుచూపుటలేదో, పత్రికాప్రయోజనములను ప్రజలుఎట్లుగ్రహించలేదో కానవచ్చును-

"నేటిప్రదర్శనములో ముఖ్యముగాపేర్కొనదగినది ౧౯౦౮వ సంవత్సరములో బొంబాయిలో స్థాపించి అప్పటినుండి నేటివరకు అవిచ్ఛిన్నముగా ప్రచురింపబడుచున్న "ఆంధ్రపత్రిక" ప్రథమంగా పేర్కొనదగినది. ఈప్రదర్శనము జయప్రదముగాజరగాలంటే ఏపిక్కావృత్తినిల్లయూ కాదు. ఇందుకు దేశములోవున్న ప్రతివారును తోడ్పడి, శీర్షములై, కారణాంతరములచే ప్రచురణమానినపత్రికలను స్వీకరించవలెను. ఇంతేకన్న ఒకేపత్రికయొక్క ప్రతిసంచికను స్వీకరించి సంపుటికరించి ప్రదర్శించినయెడల ఆయాపత్రికలలోని మార్పులెల్లడియై ఆపత్రికయొక్క ఔన్నత్యము తెలుసుకొనవచ్చును.

ప్రదర్శనఅధ్యక్షురాలగు శ్రీవేముగంటి పాపాయమ్మగారు ("హిందూసుందరి"పత్రికాసంపాదకురాలు) ప్రసంగించుచు పత్రికాసంపాదకులు ప్రజలనుకరళిమజేయుటలో వక్రమార్గముల నడుచుచున్నారనిరి,

నేడు పత్రికలస్థితి చూచినయెడల దేశములో వక్రమార్గములచే నడుపబడుచున్న పత్రికలకు ప్రజాదరణలేకపోవుటయు, అశ్లీలములతోనిండి పైమెరుగులతోనిండివున్న పత్రికలకు ప్రజాదరణనిండుగావుండుటయు కనుపించుననిరి,

[illegible]నేటికాలాలలో ప్రతిపత్రికయూ కొన్నప్రకటనలపైఆధారపడి యుండుటవలన, ఆపత్రికయొక్క గౌరవముకూడా పనిచిపోవుచున్నది ఇట్టి పరిస్థితులలో చిన్నచిన్న పత్రికలు తమపత్రికాభ్యుదయముగా కొనసాగించలేక పోవలసి గాను, అందువల్ల యీచిన్న పత్రికలన్నిటిని ప్రోత్సహించి, ఆయాపత్రికాసంపాదకులగారు, ఎలోచించుకొని, వీటికి సదగారు అభినందించిరి

ఏరెండుమూడున

వి వివిధ గ్యాప

హైద్రాబాదు బజారు ధరలు

తేది ౨౯—౬—౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లచొప్పున ధరలన్నీ హాలీకే.

ధాన్యము	పల్లా ౧కి ధర			
	రూ	అ	పై	
కిచిడి సాంబల్లు	౨౬	౦	౦	
సంబర్లు	౨౪	౮	౦	
ఢిల్లీలోగాలు	౨౩	౦	౦	
రాంసాగర్లు	౧౯	౮	౦	
సాంబ్రాం	౧౯	౪	౦	కొత్తవి
	౨౧	౮	౦	పాతవి
అర్కాటి	౧౯,	౦	౦	(కొత్తవి
	౨౨,	౦	౦	పాతవి
సోనామసూరి	౧౬నుండి	౧౯॥		కొత్తవి
బసుములు	౧౫	౦	౦	
దేశావరి	౧౬	౧	౧	
గోధుములు షర్బతి	౧౩	౮	౦	
బన్సీ	౧౩	౦	౦	
లచ్చకి	౧౬	౮	౦	
పోటియా	౧౫	౦	౦	
ఎర్రగోధుములు	౧౪	౮	౦	
జొన్నలు	౯	౦	౦	
తెల్లజొన్నలు	౯	౮	౦	
పచ్చజొన్నలు	౩	౮	౦	
మడికట్టుజొన్నలు	౩	౨	౦	
సెనగలు	౧౩	౮	౦	
కందులు	౮	౪	౦	
మినుములు	౧౧	౬	౦	
అంకెలు	౧౨	౮	౦	
సజ్జలు	౩	౪	౦	
పెసలు	౯	౧౪	౦	
పప్పు				
సెనగపప్పు	౧౫	౮	౦	
కంది ,,	౧౪౦		౦	
సిరిసెనగ,,	౨౦	౦	౦	
అంక ,,	౧౧	౪	౦	
మినప ,,	౧౯	౦	౦	
పెసర ,,	౧౮	౮	౦	
బెల్లము	౧౦ ౦ ౦	౮	౦	
ఉప్పు	౧౨	౧౩	౦	
పుల్లిగడ్డ	౫ ౪ ౦ నుంచి	౫ ౧౨ ౦	వరకు	
తెల్లసరుకు	౧౨ నుంచి	౨౦ వరకు		
చక్కెర మణుగుకు (౪౦ సే)				
జావా ,, ,,	౧౪	౦	౦	
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦	
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦	
నిజామాబాదు,, ,,	౧౩	౧౨	౦	
మిశ్రిచక్కెర ,, పల్లి	౧౩,	౧౨	౮ ౦	
కర్గాడచక్కెర,,(౪౦ సే)	౧౬	౧౨	౦	
ఎల్లిగడ్డ ,౧౨సే	౧	౮	౦	
అల్లం ,, ,,	౧	౧౨	౦	
	మణుగు ౧౨ సే			
కొబ్బెరినూనె	౪	౮	౦	
కుసుమనూనె ,,	౩	౪	౦	
నువ్వులనూనె ,,	౩	౧౨	౦	
వేరుసెనగనూనె ,,	౨	౮	౦	
పుంటినూనె ,,				
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి				
నెయ్యి దినుసుకు ౪౦ సే				
విజయనెయ్యి ,, ,,	౪౨	౦	౦	
తెలంగాణా ,, ,,	౩౯	౦	౦	
వనస్పతి డబ్బా ౧కి	౧౦౧	౨	౦	
బంగారు తు ౧కి	౫౨	౦	౦	
వెండి ౧౦౦ తు	౨౧ ౧౨ ౦,	౨౧ ౧౩ ౦		
తు ౧కి	౦	౧౧	౬	
పవరా ౧కి కాసు నా	౨౯	౮	౦	
మారకం				
పాలికి కల్దార్లు	౧౫	౧౪	౬	
కల్దారుకు హాలీలు	౧౫	౧౩	౬	
ఆముదాలు బస్తా	౧౧	౪	౦	
వేరుసెనగ	౮	౪	౦	
బుడ్డలు పల్లా ౧కి	౮	౪	౦	
పప్పు పల్లా౧కి	౧౨	౦	౦	

గమనిక: —

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుదుము. అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు.

జాబితా రిజ[illegible] వవలెను. ఇందులకు [illegible]పుడు యెవ్వరికిని [illegible]

ఇచ్చి యుండినయెడల పుండాంధ్ర గ్రంథాలయ కే. సత్తెయ్య వల్లి[illegible] సినాసను పంపిన వివ[illegible] యుండు వుండును.

ఎనిమిదవఆంధ్రమహాసభకు నుమతి దొరికినది

అధ్యక్షులవారిప్రకటన

గతసంవత్సరము మల్కాపురం మహాసభలో వరంగలుజిల్లానుండి ఏతెంచిన ప్రతినిధులు ఎనిమిదవఆంధ్రమహాసభను ఆహ్వానించియుండిరి. అ తర్వాత వరంగలుజిల్లాలోని కార్యకర్తలు తత్ప్రయత్నములలో నిమగ్నులైరి. ఆహ్వానసంఘము పేర్పడుసందర్భమున ప్రభుత్వమువారు కొన్నికారణములు తెలుపుచు వరంగలుజిల్లాకు బదులు ఏదేని వేరేజిల్లాలో ఎనిమిదవమహాసభను జరుపుకొనుట ఉచితమని సూచించిరి. అపిదప నల్లగొండ జిల్లాలో నిర్ణీతతేదులలో మహాసభ జరిపించుటకు ప్రయత్నించబడెను. స్వల్పదినములైనందున అచటి కార్యకర్తలు తొలుత వెనుకముందాడినను తుదకు తీసుకొని సమములో మహాసభనుజరుపుటకు సంసిద్ధులై ఆహ్వానసంఘము ఏర్పాటుచేసుకొనిరి. ఈలోపున వరంగలుజిల్లా ద్వితీయ ఆంధ్రమహాసభ ఏర్పాటులు జరిగెను. మహబూబాబాదు తాలూకాలో ఈదులపూసపల్లి గ్రామంలో మహాసభకు స్థలనిర్ణయమై అధ్యక్షునిఎన్నికజరిగి అనుమతివ్యవహారములు నడుపబడెను. తుదకు మహాసభకు ఒకరోజు ముందు అనుమతిలేఖ తాలుక్దారివద్దనుండి ఆహ్వానసంఘమువారికిఅందెను. అధ్యక్షుల ఉపన్యాసములను తీర్మానప్రతులను, వాటిఉర్దూతర్జుమాలను, తగినవ్యవధితో తాలూక్దారుకుఅందచేసి వారిచిమార్పులకు మార్పులకులోబడి మహాసభజరుపవలెనని షరతులువిధింపబడియుండెను. ఈషరతులు ఆచరణసాధ్యమైనవి కానందునను ఆంధ్రుల ఆత్మగౌరవమునకు భంగకరము కానున్నందునను, పౌరస్వత్వపు హక్కు అను మొదలంట లేకుండజేయునందున మహాసభను జరుపజాలమని జిల్లాసభను ఆపివేయుటకు తీర్మానించెను. ఈ తీర్మానమును అధ్యక్షులగు శ్రీ సర్వారంగారావు పంతులుగారు సభాస్థలమునకువెళ్లి సభికులకు వినిపించవలసివచ్చినందున వారును యింకా ముఖ్యకార్యకర్తలును, నేనును పూసలపల్లిగ్రామమునకు వెళ్లితిమి. వివిధ తాలూకాలనుండి ఏతెంచినప్రతినిధులలో యువకులైనవారు ఈ విధానమును తెలుసుకొని ఆగ్రహపూరితులైరి. మహాసభను ఆపినంతనే చాలదు ముందుచేయవలసిన నిర్ణయమును ఇప్పుడే చేయవలయునని పట్టుబట్టిరి. వయోవృద్ధులును, అనుభవజ్ఞులైనవారును, నిరుత్సాహపడిరి. ఆహ్వానసంఘమ్ములో కష్టనష్టములను భరించి మంటప నిర్మాణము మున్నగు పనులను నిర్వహించినవారు కంట అశ్రుబిందువుల జారవిడచిరి. ఈవిధ చిత్తవృత్తులవారిని సమాధానపరచుట మాకు చాలకష్టమైనది. అందరున్ను క్రమశిక్షణ, నియమబద్ధస్వభావులైనందున జిల్లాకమిటీ తీర్మానమును ఎట్టకేలకు శిరసావహించిరి. ముందుభవితవ్యమును నిర్ణయించుటకు స్థాయిసంఘమునకు, కార్యకారిణీసంఘమునకు వదలివేసిరి. తర్వాత కార్యకారిణీసభవారు ఇటీవలనే ౨-౨ అర్దిబెహెస్తు నాడు సమావేశమైన స్థాయిసంఘమువారు పరిస్థితులను అన్నిటిని ఆలోచించి షరతులను తొలగించుటకొఱకు వ్యవహారము జరుపుటకు అధ్యక్షుడనైనందున నాకు అధికారమిచ్చిరి. ఈషరతులు తొలగిననే గాని ఎనిమిదవ ఆంధ్రమహాసభను జరుపగలుగుదుమని అందరు అభిప్రాయపడిరి. ఎనిమిదవ ఆంధ్రమహాసభకిది పరీక్షాసమయముగానుండినది. కాని ప్రభుత్వమువారు పరిస్థితులన్నింటిని ఆలోచించి మన ఆంధ్రమహాసభల పూర్వసాంప్రదాయముల ననుసరించి కాబోలును యేషరతులులేకుండనే అనుమతిప్రసాదించినారని ఇప్పుడు దేశీయులకు తెలుపు భాగ్యము నాకులభించినందుకు నేను సంతసించుచున్నాను. వరంగలుజిల్లా ద్వితీయాంధ్రమహాసభను ఆపివేయవలసినపరిస్థితులవల్ల కలిగినఆవేదన దేశీయులకు ఇప్పుడు సంతసము గామారునని ఆశించుచున్నాను. నేను, తెలంగాణాంధ్రులందరిపక్షమున ప్రభుత్వముయొక్క ఈసౌమ్యవిధానమును అభినందించుచు కృతజ్ఞతాభివందనములు తెలుపుచున్నాను. దేశీయులుకూడ ఈపరివర్తనమును పురస్కరించుకొని గడచినదానికి ఆందోళనపడుటకు బదులు ఉద్యమవ్యాప్తిలో శ్రద్ధాభక్తులతో కార్యదీక్షాతత్పరులై పనిచేయుదురని కోరుచున్నాను.

మన ఎనిమిదవ ఆంధ్రమహాసభ చిలుకూరులో (హుజూరునగరంతాలూకా నల్లగొండజిల్లా) ౧౫, ౧౬, ౧౭ తేదులలో శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతన సమావేశముకానున్నది. ఈలోపున జిల్లాసంఘములు చురుకుగాపనిజేసి అధికసంఖ్యలో ప్రతినిధులువచ్చే ఏర్పాట్లుజేయవలయును. నల్లగొండజిల్లా ఆహ్వానసంఘమువారును తమ సర్వశక్తులనువినియోగించి మహాసభను జయప్రదముగా జరుపగలరని కోరుచున్నాను.

మం. రామచంద్రరావు
ఆంధ్రమహాసభాధ్యక్షుడు.

బ్రిటన్‌పై విమాన దాడులలో [illegible]మంది మరణం

బ్రిటను దేశీయాంగశాఖమంత్రి [illegible] పార్లమెంటరీ సెక్రటరీగారు ౩౦ [illegible] మంది చనిపోయినట్లును [illegible] మంది గాయపడినట్లును ప్రకటించిరి. [illegible]

ఇందూరుతో అరెస్టులు

సంస్థాన ప్రభుత్వాజ్ఞను ప్రజామండలి అతిక్రమించినది.

ఇందూరు మార్చి 29

మార్చి 28 నుంచి 30 వ తేదీలో ఇందూరు సంస్థాన ప్రజామండలి సమావేశం జరుగునని ఇదివరలో ప్రకటించబడెను. దీనిని ఇందూరు సంస్థాన ప్రభుత్వము నిషేధించినది. ఈ నిషేధమును అతిక్రమించినందుకు ప్రజామండలి సభ్యులను 16 మందిని అరెస్టు చేసిరి. అరెస్టయినవారిలో ప్రజామండలి ప్రస్తుత అధ్యక్షుడు కొఠారి, క్రిందటి అధ్యక్షుడు వున్నారు.

ఇందూరు నగర పౌరులు ఈ వేళ హర్తాలు జరిపిరి.

హరిజనులకు హరిజనిస్థాన్

లక్నో, మార్చి 30

పూనాలోని అఖిలభారత హరిజన రాజ్యసభాధ్యక్షుడు పి. ఎన్. రాజభోజ్ గారు గ్వాలియరు మొదలయిన సంస్థానాలలో యుద్ధసహాయము ప్రచారము సంచారము చేసి వచ్చిరి. రాజభోజ్ గారి అధ్యక్షతక్రిందనే రాంపూర్ హరిజనుల నేకమంది సమావేశమైనసభ యీ వారం ఆరంభంలో జరిగినది.

రాజభోజ్ గారు ఉపన్యాసంలో హరిజనులు సవర్ణహిందువులనుండి వీడిపోయి వేరుగా ఒక పాకిస్థానంవంటి దానిని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం రావచ్చుననిరి.

భారతదేశపు నేటి విషమదశలో కాంగ్రెసు మొదలయిన పక్షాలవారిచేత హరిజనులు ఇతరగతులవారు తప్పుదారినిబడిపోవరాదని హెచ్చరించిరి.

అమ్మకము

[illegible] హార్స్ పవర్ గల్గిన క్రాంప్టన్ [illegible] ఎలక్ట్రిక్ మోటారు, పుల్లీ [illegible] అమ్మకమునకున్నది. [illegible] ప్రయోగింపబడలేదు. నూతనమైనది. కావలయువారు వివరములకు యీ [illegible] వ్రాసికొనగోరుడు.

కొడారపు లక్ష్మయ్య
ఆబ్బుల్లారిసాల - హైద్రాబాద్

స్వదేశీమోటార్లు

మైసూరు సంస్థానంలో నిర్మాణశాలా స్థాపన

బొంబాయిమార్చి ౨౮

ఈ భారతదేశంలో మోటారుకారులు ఈసంవత్సరాంతంలోపుగా అవస్ట్రానికితయారగునట్లు కనబడుచున్నది. రాబోవునెలలో రెండుపాతిక కోట్ల రూపాయలమూలధనంతో మైసూరులోఒక కంపెనీ రిజిష్టరగును. ఈకంపెనీపెట్టుచున్న వారికి సౌకర్యాలు సమకూర్చుటకు మైసూరుప్రభుత్వము మాటయిచ్చినది. మోటారు నిర్మాణశాల మైసూరు సంస్థానంలో కట్టబడును. ఒకరకపుమోటారు కారులను మాత్రమే తయారుచేయవలెనని మొదలు అనుకొనిరి. కానిఇపుడు మార్చుచున్న ఏర్పాటు ననుసరించి వివిధములైన మోటారులు తయారుచేయుటకు అవకాశముండగలదు.

హి.ఘ.హ.నిజాం స్టేట్ రైల్వే

నోటీసు.

ఏప్రిల్ 1941 తేదినుండి మొదలుకొని యీక్రిందిస్టేషనులలో పార్సిళ్లు, మరియు సరుకులు ఎగుమతిదిగుమతులసమయము లీ క్రిందివిధముగా యుండును.

	గం. ని.నుండి		గం. ని. వరకు
ముగట్	11-00	...	17-00
చురవా.	11_00	...	17-00
వార్ధగాం.	7-00	...	14-30
దోండి.	7-00	...	13-00
సింగనపూర్.	7-00	...	12-00.
గుళ్లపల్లి.	7-00	...	17-00
రంజని.	7-00	...	17-00

బై ఆర్డర్

పౌరరక్షణ సంస్థను గూర్చి ఆక్షేపణ

ఢిల్లీఅసెంబ్లిలో బడ్జెట్టుచర్చ

క్రొత్త ఢిల్లీమార్చి ౨౮

నేటిదినం ఇక్కడఅసెంబ్లీసభలోవివిధశాఖలు కోరిన సవరణకోరినపద్దులగురించిచర్చలుజరిగినవి. అందులో పోలీసుశాఖవారుకోరినపద్దులగూర్చి మౌలానా అబ్దుల్ ఘనీగారు ఆక్షేపించుచు పౌరరక్షణదళ సంస్థలనుగురించి తీవ్రంగవిమర్శించిరి. కౌన్సిలు పండిత నీలకంఠదాసు, ఏ. యస్. ఛటోపాధ్యాయగార్లు ప్రసంగిస్తూ పౌరరక్షణదళాలు కేవలంనిరర్థకమనియు వాటిపైవ్యయపరచే సొమ్ముఅంతయూ వ్యర్థమనియు చెప్పిరి. దేశీయవాలంటీర్ల దళాలను ప్రోత్సహించవలెను గాని భారతదేశరక్షణ [illegible] అట్టిసంస్థలను [illegible] చేయుటకు తగదనిరి. ఇవిపౌరరక్షణసంస్థలకన్న బాగుగా పనిచేయగలవు. వీటికిఆయుధశిక్షణకూడా ఇవ్వవలెననిరి.

కాంగ్రెసు, ముస్లింలీగు నాటి జాతీయ సంస్థలపై ప్రభుత్వముప్రవేశపెట్టిన నిషేధాలను కాశ్మీగారు ఆక్షేపించిరి. పండితనీలకంఠదాస్ గారు [illegible] రాష్ట్రములో కొందరుమిత్రులవా, అంతరంగిక సంక్షోభములు లేకుండా నివారించెసంస్థలను ఏర్పరచు సందర్భంలో ప్రభుత్వానికి అన్నివిధములా సహాయపడుటకు సిద్ధంగానున్నారట. అయినను [illegible] ప్రభుత్వముఉపయోగించుకొనలేదనిరి.

హోంమెంబరగుసర్ రెజినాల్డుమాక్స్వెల్ గారు సమాధానమిచ్చుచు యుద్ధకాలంలో భవనసంరక్షణ మొదలైనపోలీసుల విధులను నెరవేర్చుటకు యిట్టిసంస్థలు కేంద్రములోను రాష్ట్రములోనూ బయలుదేరుచుండునవనిరి. రాష్ట్రీయప్రభుత్వాలే యిట్టిపౌరరక్షణసంస్థలను నియమించును కాబట్టి వీటినియామకములో కేంద్రప్రభుత్వానికి బాధ్యతఉండదనిరి.

యుద్ధకాలంలో దేశములో క్రమశిక్షణకలిగినట్టివాలంటీర్లసంస్థ ఒక్కటేఅధికారము కలిగి ఉండవలెను. వాటియూనిఫారందుస్తులను బట్టి చూడగనే వాటినిగుర్తించగలిగిఉండవలెను, అంతేకాని నానారకాలయూనిఫారందుస్తులుగల అనధికారి వాలంటీరుదళాలు ఉండుటమంచిది కాదనిరి, తుదకుకోరినపద్దుఅధికసంఖ్యగల ఓట్లచే ఆమోదితమయ్యెను.

ఉగాదికానుక’ లో,

‘పాటా! పద్యమా!’
‘ఉగాది కానుక’
‘సౌదర్యం’
‘పాంథుడా’
‘అరనిదీపం’
‘మనవ్యవసాయం’
‘చిత్రరంగం’
‘తెనుగునుడికారము దానిస్వరూపము’
‘పాడు-నేడు’
‘వార్తలు-విశేషాలు’
....

‘ఆంధ్రకేసరి’

మాసపత్రిక   గ్రంథమాల

178, సుల్తాన్‌బజారు, హైద్రాబాదు.

నేటిరాత్రి   నేటిరాత్రి

హాస్యకేసరిమళ్లీవస్తున్నాడు

బ్యారిష్టర్‌పార్వతీశం

బ్యారిష్టరుగారితో గ్రంథములద్వారనేమి క్రిందటిపర్యాయమువారు దయచేసినప్పుడైతేనేమి పరిచయం ఆంధ్రులలోచాలామందికికలిగింది

విదేశాలకువెళ్ళి విద్యార్థులందరు భ్రష్టులౌతారనిఅందరి అభిప్రాయం అలాగాదని నిరూపించారు బ్యారిష్టరుగారు. ఆత్మగౌరవం, దేశాభిమానం, భాషాభిమానం, యివన్నీ వారిముఖ్యగుణాలు. వారిదర్శనంమళ్లీచేసి కోండి

సాగర్ టాకీసు
హైద్రాబాదు

సిర్కో-వారి
అద్వితీయ
సాంఘిక
చిత్రము

భారత దేశమునందలి మూలమూలలయందు
ఈచిత్రము యొక్క ఘనతమారు మ్రోగుచున్నది

గీత

(హిందీ)

ROYAL'S 14TH JEWEL

పొరపడినవారికి మార్గదర్శకము
ప్రమాదమున నున్నవారికి చేయూత
కష్టపరంపరచే క్రుంగియున్నవారికి
ఆశాజ్యోతి
......
దుర్గాఖోటే, చంద్రమోహన్
నజీర్, ఆశాలత
మొదలైనవారు నటించారు

3 ఏప్రిల్ 1941 గురువారంనుండి
ప్రారంభమైనది
యుద్ధవార్తలుగూడా ఉంటవి

దిల్షాద్ టాకీస్

అష్టమ ఆంధ్ర మహాసభ

ఆహ్వాన సంఘమువారు గుర్తింపవలసిన విషయాలు

అష్టమ ఆంధ్రమహాసభ త్వరలో జరుగబోవుచుండెను. దీనికి "చిలుకూరు"లో జరుపబడునని ప్రకటించారు. కాని "చిలుకూరు"లో ఏయే వసతుల గమనించి అక్కడ నిర్ణయింపబడినది అన్న ప్రశ్న కొందరిని బాధించుచున్నది. ముఖ్యంగా "చిలుకూరు"లో నీటివసతి తక్కువ. పెద్దబావులు పుష్కలంగా గల మల్కాపురంలోని స్నానాలకు చాల దూరంపోవలసివచ్చిందే! ఇక చిలుకూరులో వేరే గ్రామంపోవలసివస్తుందని భయము. ఇక్కడ ఒకబంగళా లభ్యమగుటకన్న ఈప్రాంతమంతా చింతలగూడెం, శేతవోలు మొదలగుప్రదేశాలకన్న దీనికేమి? కావల్సింది మహాజనసౌకర్యంగనుక. తగుశ్రద్ధవహించి ప్రదేశాన్ని నిర్ణయించవలసినదని మనవి.

గతమల్కాపురం ఆంధ్రమహాసభవారు బ్రాహ్మణహోటళ్ళ సౌకర్యంకలిగించినారమని ప్రకటించి స్నానాలుకూడ చేయుని ఇతర మతస్థులతో కలసి పండించు ఏర్పాటుచేసి మాకు అంటుదోషాలుఘటింపజేసినట్లే ఇప్పుడుకూడ చేసెదరా? లేక కమనుండి పరిశుభ్రమైనఏర్పాట్లు కానున్నచో మంచి ఆంధ్రబ్రాహ్మణహోటళ్ళ కాజ్ఞనిత్తురా? ఈ విషయంలో ఆహ్వానసంఘమువారి ప్రత్యేక ప్రకటన అవసరం.

ఇట్లు
పులిజాల

ఈరాసీల దౌర్జన్యము

కరీనగర ఆంధ్రజనసంఘకార్యవర్గసభ్యుని ప్రకటన

సిరిసిల్ల, ౧-౨-౬-౫౦

నేను ఈరాసీలదౌర్జన్యము కండ్లారచూచితిని వీరికదుక్రౌనుబోటులు. సిరిసిల్ల గ్రామములో కెఱం రూపాయలువసూలుచేయుచలచిరి. చిల్లిగవ్వదొరకనందున గంవతేదిన "హిందూఆర్యమర్దాబాదు, యిస్లాంజిందాబాదు" అని ప్రదర్శనముచేసిరి. ౨వ తేదినాడుమా దేవాయగారు వస్తున్నారని వినగానే పోలీసువారు పిండ్లనుబెళ్ళిపోమ్మనిరి, త్రోవగుండ తిప ఎయిపల్లి గుండ సాంబయ్యసాహుకారిని రెండుబండ్లుపోవుచుండగాఅపిరి వద్దన్న దెబ్బల కొట్టిరి. నేనుదేశసేవకుడనని తెలిసిన నావద్దికివచ్చెను. నేనుస్వయముగా మంతిజంపోలీసువద్దికితీసుకవెళ్ళిదెబ్బలుచూపించి ఇదేమిదౌర్జన్యమనియడిగితిని. అందులకుమంతెజంగారునాకు రేమి తెలియుదు తహసీల్దారువద్దికి పొమ్మనిరి. నేనునాజిం ఖాజాదారివద్దికితీసుకవెళ్ళితిని. వారు ఏమిచేయక పోలీసువద్దికిపొమ్మనిరి. సాహుకారి నిరాకచే విధిలేక బండిపైసామాను పెట్టుకొని వెట్టి పనికిబయులుదేరెను. వెట్టి వీరయ్య కుమ్మరాల తా౹౹ కామారెడ్డి బండ్లనుకూడబలవంతముగ వెట్టికట్టిరి. ఈదౌర్జన్యమంత కండ్లారజూచితిని ప్రభుత్వము వారు అరికట్టగలరు.

ఇట్లు,
యస్, భూపతిరెడ్డి,
కరీంనగరజిల్లా ఆంధ్రజనసంఘ
కార్యకారిణీసభ్యుడు.

విజ్ఞానని కేతనము

పెండ్లికట్నములు

ఖమ్మంమెట్టు ౨౫-౩-౪౧

శ్రీ పుల్లఖండం శ్రీరాములుగారు వారికుమారుడు చి౹౹లక్ష్మీనారాయణ వివాహ సందర్భమున నికేతనమునకు శబ్దరత్నాకరము తెప్పించి యిచ్చుటకు వాగ్దానము గావించినారు.

శ్రీ కిషన్‌లాల్ గారు (నాగపూరు) వారి కుమారుడు చి౹౹ దముడువాల్ వివాహ సందర్భమున రు౫౧లు విజ్ఞాననికేతనమునకు విరాళంగా పంపించారు.

పత్రికా దానములు

శ్రీ పనుమర్తి వెంకట లక్ష్మయ్య గారు ఈ సంవత్సరంకూడ ఆంధ్రవారపత్రికకు చందాచెల్లించి నికేతనమునకు ఇచ్చుచున్నారు.

శ్రీ అక్కరాజు రామచంద్రరావు (డాక్టరుగారు) యిల్లెస్ట్రేటెడ్ వీక్లిని గ్రంథాలయమునకు తెప్పించియిచ్చుచున్నారు.

దాతలందరకు కృతజ్ఞతావందనములు.

ఇట్లు
కో. నారాయణమూర్తి,
కార్యదర్శి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకు ఏజంటు

శ్రీ మంతెన వెంకటరాజుగారు నియమింపబడిరి

[స్వ.వి.] మద్రాసు, మార్చి-౩౧

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ కళా వెంకటరావుగారు నిర్బంధములనున్న కారణమున రాష్ట్రకాంగ్రెసుసంఘ సంయుక్తకార్యదర్శియు, గుంటూరుజిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆయిన శ్రీ మంతెన వెంకటరాజుగారిని ఏజంటుగనియమింపబడిరి. వారు నిన్న వచ్చి కార్యస్థానము ఛార్జీ పుచ్చుకొనిరి.

"వైవాహిక సౌఖ్యం సంపూర్ణంగా పొందుటకు
"డాక్టరు మహాంబ్ నైట్ పిల్సు" వాడండి



"డా౹౹ మహాంబ్స్ నైట్‌పిల్సు" నరముల బలహీనత, నిద్రలేమి, జ్ఞాపకశక్తి, బలము క్షీణించుట, జీవశక్తి తక్కువగానుండుట మున్నగులక్షణములుగల స్త్రీ పురుషుల అమోఘమైన బలమునిచ్చు ఔషధము. నపుంసకత్వము, ఇంద్రియనష్టములు కుదురును. మంచిఉల్లాసము, ఉద్రేకము కలిగించి, వైవాహిక సౌఖ్యాన్ని సంపూర్ణముగా అనుభవించునట్లుచేయును. అది నిరపాయమైన ఔషధము. మత్తుపదార్థములు కలియలేదు. ఒకపెట్టెలో పది మాత్రలుండును. జీవశక్తిని సంపూర్ణముగా పొసంగుటకివి చాలును. ఒక్కొక్కసమయానికి "డా౹౹ మహాంబ్స్ నైట్‌పిల్సు" ఒక మాత్రనే వాడిన చాలినప్పటికి పెండ్లిఅయిన ప్రతివారు ఒకపెట్టె దగ్గర ఉంచుకొనుట మంచిది. అదివాడిన కొద్దిసేపటికి ఉద్రేకము స్తంభనశక్తి అనేకరెట్లు ఎక్కువగును. వయోవిచక్షణలేకుండా ఎట్టివారైనా ప్రతిసారి సాంసారిక సౌఖ్యాన్ని పొందుతారు! కొద్దికాలంలో, నమ్మకంగా జీవశక్తిని తిరిగి కలిగించు ఔషధములలో ప్రపంచంలో "డా౹౹ మహాంబ్స్ నైట్‌పిల్సు"కు మించినదిలేదు. వెల పెట్టె 1-8 రూ౹ ౫ పోస్టేజి 9 అణాలు, సీల్లు గట్టిగా ఉన్నది లేనిది చూచుకోవలెను.

అందరి కెమిస్టులవద్దను, అన్నిస్టోరులలోను దొరకును.

సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో- మ. ఘ.వ. నిజాంకెమిస్టులు.
చార్‌కమాన్- హైద్రాబాదు (దక్కన్)

A products of MAHAMBS REMEDIES LTD., P.O. Box954, Bombay

దొంగల భయములేదు! అగ్నిప్రమాదములేదు!

సిద్దేశ్వర్

మీకు రక్షణ యివ్వగలదు
(ఇండియాప్రభుత్వములో రిజిష్టరు చేయబడినది)

అనేకప్రదర్శనములలో బంగారు పతకములు పొందినవి.

మ.ఘ.వ. నిజాంరాష్ట్రమున 10 సంవత్సరముల నుండి ప్రఖ్యాతిగాంచిన

సిద్దేశ్వర్

తిజోరీలు, అల్మారీలు, క్యాష్‌పెట్టెలు, వివిధ రకములలో దొరుకగలవు. అతుకులులేని ఉక్కు రేకుతో చేయబడిన ఈతిజోరీలు, విదేశీ రకములకంటె ఉత్తమమైనవి. వెల నరసము.

హెడ్డాఫీసు- హాల్లీ.
ప్రొప్రైటరు
జి. యస్. కమ్మార్

ప్రదర్శనశాల: మొహియొద్దీన్ బిల్డింగ్స్,
అబిదురోడ్డు, హైదరాబాదు-దక్కన్.

మూలశంక హా

"ఒకయోగివలన ప్రసాదింపబడిన దివ్యౌషధ రక్తస్రావమున్నను, లేకున్న దిగాని, క్రొత్తగాగాని, లోపలివిగాని వెలుపలివిగాని యెట్టిపరిస్థితిలో యున్నను అర్శమరోగము ఒకపర్యాయమువాడిన అద్భుతమైనగుణమిచ్చును. దురద, మంట, రక్తస్రావము వెంటనే ఆగిపోవును. మూడురోజులలో ఎట్టి పెద్దపరిస్థితిలోనున్నను నయమగును. భగంద్రములుగూడనయమగును. లక్షలమంది ఇదివరకుపయోగించి గుణమునుపొందినారు. నయముకానిచో సొమ్ము వాపసుయివ్వబడును. రు౹౹2/-

ఆరోగ్యసదన్
మధ్గాదేవిస్ట్రీట్-బొంబాయి

గనోరియాబాధలనుండి రక్షించుకొనవలయునన్న

ట్రేడ్ మార్కు

జాండు గనోమిక్స్చర్ వాడుడు.

చాలకాలమునుండియున్న గనోరియా, దానివలనకలుగు యితరవ్యాధులు అతిశీఘ్రముగా స్వస్థతకలుగజేయు దివ్యౌషధము. యిపుడే పరీక్షించండి

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.
నైజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె. పారిఖ్ అండుకో, సికింద్రాబాదు.

మకరధ్వజరసాయనము

ఆయుర్వేద మందులలో ఇంతకంటె గొప్ప విలువగలమందేదియులేదు. ఇది దుర్బలతనిరోగము ఈసృష్టిలోలేదు సరికదా గొప్పవిశేషమేమనగా 100 సంవత్సరములవరకుఆరోగ్యవంతునిగా చేయును.

ఈశ్వర సాక్షాత్కారసిద్ధుడు త్రికాలవేదిసిద్ధ నాగార్జునకృతము. స్వర్ణరజతలోహములుకాని భస్మసమ్మిళితము. ఈమందు సేవించినవారు "బహువర్ష శతంజీవ" అనిచెప్పినది సార్థకముగా అంగదౌర్బల్యము శుక్లనష్టము, మూత్రములోపోవుట, స్వప్నస్ఖలనము నపుంసకత్వము బోగొట్టి అనుదినము అనేకమంది భార్యలతో "యావద్యౌవనసంగసుభోగకామ్యం" యన్నప్రకారం కామభోగ మనుభవింపగల శక్తిని గల్గించుటయేగాక "వృద్ధోపిలభతేసుతం" వృద్ధులైనప్పటికి దంపతులిరువురు పూర్వపు యౌవన దశలోవలె నిత్య కామసౌఖ్యమనుభవిపజేసి వంధ్యత్వమును బోగొట్టి నిస్సంశయముగ సంతానప్రాప్తిగల్గించును ఇతరమందుల కన్నిటికినిబదరని దీర్ఘవ్యాధులు. అతిమూత్రము, మధుమేహము అజీర్ణ పరిణామశూల, జలోదరం, వాతంపెరుగుట, కడుపుపెద్దదగుట, ఆమవాతం. కీళ్లన్నియు నొప్పులు. వాపులు పక్షవాతం, మూతి వంకరపోవుట, మూలరోగములచే రక్తముపడుట, సవాయీమేహము, తిమ్మిర్లు, మేహవ్రణములు, మచ్చలు, పొడలు, పుండ్లు క్షయ ఉబ్బసం, అండవృద్ధి, వరిబీజం, అండపురదలు, రాత్రి నిద్రపట్టకుండుట, స్వప్నములు, కడుపుబ్బరం, మూత్రవ్యాధులు, కడుపుబిగపట్టుట, గుండెలుకొట్టుకొనుట, అర్శస్సు, భగంద్రం, అసనగండమాల గళగండమాల, జ్ఞాపకశక్తి తగ్గుట, స్త్రీలకు బహిష్టినొప్పి, సరిగా ప్రతిమాసం బహిష్టుకాకుండుట, కడుపుపెద్దదై స్థూల్యముపెరుగుట, గర్భముగలుగకపోవుట, గర్భస్రావం పుట్టినశిశువులుపోవుచుండుట మూత్రస్థానములో గడ్డలు, మర్మాంగము పెరుగుట, పుండ్లు, యోనిద్వారా తెలుపు పసుపు స్రావం కురుకురోగము నడుమురోగము, తలనొప్పి ఆకలిలేకుండుట, హిస్టీరియా, కాకిసొమ్ము, పిచ్చిచేష్టలు, పిశాచగ్రహలక్షణములు, పిల్లలకువచ్చెడి సర్వవ్యాధులు, కడుపులో లివరుస్ప్లీను ఒల్లపెరుగుట, కొరింతదగ్గు, అజీర్ణవిరేచనము-జ్వరము, ఎల్లప్పుడు పీక్కుచుండుట, కాళ్లుచేతులు సన్నమై కడుపు తల పెద్దదగుట, ఇతరవైద్యములు లేనికిలొంగని దీర్ఘబందమైనరోగములన్నిటినిబోగొట్టి సంపూర్ణారోగ్యమును గల్గించుటయేగాక అణిమాద్యష్టసిద్ధుని "అహోను వచనానుసారం శతాయుష్కరం ధ్రువం" నూరుసంవత్సరములు యవ్వనవంతముగ జీవింపగలుగుటలో ఎంతమాత్రము సందేహింపనిలేని గ్యారంటిగల 2 మందులు. 40 దినములకు రు15-0-0 వి.పి. 0-12-0లు. జవాబుకుబిళ్లలుపంపవలెను.

డాక్టర్ రత్నంఅండ్‌సన్సు మెడికల్‌హాల్ 252 బి.మలకపేట, హైద్రాబాదు (దక్కన్)
డాక్టర్ సుబ్రహ్మణ్యం బ్రాంచి:- మనోహర్ సినిమాఎదుట-సికింద్రాబాదు.
వి. పి. గా తెప్పించుకొనువారు హైద్రాబాదుకు వ్రాసుకోవలెను.

దక్కన్ యిన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్
అధ్యక్షులవారి సముఖమునకు
బెజవాడ

అయ్యా,

పాలసీ నెం. 1722 మరియు 1768 ల క్లెయిము విషయము

కీ. శే. మాపినతల్లి పాపమ్మగారికి సంబంధించిన పై రెండు పాలసీల క్లెయిము మొత్తము రు॥ 2000/-లు నాకుముట్టినవని సంతోషపూర్వకముగా తెలుపుకొనుచున్నాను. క్లెయిము కాగితములు త్వరలో విచారించి పైకమును చెల్లించినందుకు వ్యవస్థాపకులకు మా కృతజ్ఞతలు. కంపెనీకి ఎల్లప్పుడు జయముచేకూరుగాకయని కోరుచున్నాను.

(సం) ప్రేంకుమార్
వారసుడు
నిజాంరాజ్య ఆర్యప్రతినిధిసభకు గౌరవవర్యవేక్షకుడు

జనపరిగణనము

మార్చి ౩౧.

ఈనెల 'గోలకొండ' పత్రిక రెండవ సంచికలో వాకీంపహాడ్ మెట్టుపల్లి అను వార్త వ్రాసిన వార్తయేమిటో చదివితిని. దుర్భేద్యమైనది కాదని కుశలమైనవని మా సంకల్పములో నున్నది. నిజమైన సంగతులివి.

మా పొడవునకు కుడి క్రింద ఒక చిన్న గ్రామము గలదు. పూర్వము జనసంఖ్య (౧౩౨౦) కాని ఈ వత్సరము జనపరిగణనములో (౧౪౦౩) లెక్క చేయబడినది. పరిగణకులు వెంకటరావు, నారాయణరావు బట్టు వెంకయ్య, వెంకటరావు మాలిపటేలు, వల్లురు సర్కారి ఉద్యోగులే. వారలు కడు జాగ్రత్తగ లెక్కవ్రాసిరి. చనిపోయినవారిని, బ్రతుకపోయినవారిని, అత్తవారియింటికి పోయినవారిని లెక్కపెట్టక, నిజసంఖ్య (౧౩౧౩) తీసిరి. తనిఖీకునిందాలగు తహసీలువుమీదువారు నారాయణగారు సరిచూచుకొనిరి. సరిగానుండెను. ఆనాటి తేదీ అక్కరిపేగేనాటువచ్చి రాత్రి తనిఖీచేసిరి. మందకొండలి, చేనుకొండలి, పోయినవారిని కొట్టివేసెను. పెండ్లివాడు తనిఖీచేసి కొలువతియ్యబోయినవారిని మిరుపకాయలు ఏరబోయిన వారిని వరికోతలకు పోయినవారిని కొట్టివేసిరి. ఇది గాక జ్వరమువచ్చినవారిని, చిన్న పిల్లలనుగూడ కొట్టివేసెను. చివరకు బయటి భూమికి వెళ్లినవాండ్లనుగూడ కొట్టివేసెను చెంబుపట్టుకపోయినవారు తిరిగి వచ్చి అయ్యా సేవపున్నామనగా, అనిన సేవచూచి నప్పుడులేవుకనుకనిన్ను కొట్టివేసితిని తిరిగిలెక్క కురావు అనిబదులుచెప్పెను. పిరికర్యాత కరీంనగర తహశీలు పేష్కారువచ్చి చూచుకొనిరి. వారుమా చివప్పుడు కొట్టివేసినవారు ఇంట్లోనుండిరి. తనిఖీచేసినప్పుడులేవుకదాయని వారిపేరుపూర్తిగా కొట్టివేసెను. నల్లురు మమారుకునిందాలముందట తహశీల్దారుగారు పేష్కారును "నీవుచూచినపుడు ఈ కొట్టివేయబడినవారుండిరా?" యని ప్రశ్నింప వుండిరనిరి. తహశీలుదారు గారు పేష్కారును కోపగించి ఇట్లెందుకుచేసితివని, క్రొత్త పుస్తకమిచ్చి తిరిగివార్లపేరువ్రాయుమని యాజ్ఞాపించిరి మమారుకునిందాలు అట్లే కొట్టివేయబడినవారి పేరులుచేర్చిరి. క్రొత్త గోష్వారా తయారుచేసిరి ౮-౩-౧౯౪౧ తేదిన నారాయణపుమీదువారు, గిర్దావరు పేష్కారుగార్లు కారులోపరగెత్తివచ్చి పాతిస్లిప్పు, క్రొత్తబుక్కులు, కచ్చతఖ్తులు అన్ని తీసుకపోయిరి. తెల్లవారి (౫-౩-౧౯౪౦) కమ్మని ఆజ్ఞాపించిరి అజ్ఞానుసారము నల్లురు మమారుకునిందాలుపోయిరి. క్రొత్త గోష్వారాలను గిర్దావరుచింపించి మొదలు కొట్టివేయబడినవారిపేర్లు తీసివేయించి (౧౪౦౩) మందిగోష్వారా తీయించిరి. ఈ వింతచర్యజూచి మమారుకునిందాలు ఆశ్చర్యాన్వితులైరి. (౧౧-౩-౧౯౪౦) తేదిన తహశీల్దారుగారు మమారుకునిందాల తనిఖీకునిందాల వాజ్మూలములు తీసుకొనిరి. ఏమియు నేయలేదు.

వాకీం గారువ్రాసినవ్రాతలు శుద్ధఅబద్ధము. మక్తెలో బట్టు రంగయ్యలేడు, వెంకటరెడ్డిలేడు ఎవరుగాని సంఖ్య హెచ్చు వ్రాయలేదు ఇండియా అంతటజనసంఖ్య హెచ్చుచుండ ఈ గ్రామములో ౧౦౦కి౩౦ మందిని తక్కువ వ్రాయుట కడు శోచనీయము ఇచ్చటిప్రజలుతిరిగి జనపరిగణనము చేయవలెనని కోరుచున్నారు. ఇట్లుచేసిన విపరీతముగ సంఖ్య హెచ్చగలదని జనులు ధైర్యముతో చెప్పుచున్నారు నేనువ్రాసినసంగతులన్నీ నిజమైనవి బాధ్యతగల అధికారివచ్చిన ప్రసంగించి రుజువుచేయగలను.

ఇట్లు
చొక్కా రావు-
ఇరుసల ..., తా॥ కరీంనగరము

పంచాంగముఁదెలిసిన పులి

తిర్మలగిరి సూర్యాపేట జనగామలమధ్య రాంచబాటపైరెంటికిని సరిసమానదూరములో కలదు. గ్రామపరిసరమున రాంచబాట నానుకొన్న రెండుసామాన్య వనరహితములైన గుట్టలుగలవు. అందుపెక్కు గుహలున్నను, గ్రామపువైపే మృగవాసయోగ్యమగునొక పెద్దగుహకలదు. ఇదియే తమఉదరపోషణార్థమైనను, విలాసార్థమైనను మా గ్రామమునప్పుడప్పుడు దర్శించువనజీవులకనువగు విడిదియనిచెప్పనొప్పును. ఇంకవిశేషమేమనఁగాఁ తప ||ము ఇదేనెల యిదే తారీఖు యిదేవేళకు గ్రామపరిసరమున ముగ్గురు యువకులను కొట్టి గాయపర్చి యుండెనని యీపత్రికమూలమున నే వినియుంటిని. తిరిగి ఆదే నెలతారీఖు వేళ సరిగాకలియుటచే, గొప్పయుద్యోగిగన దొరాలోస్థుకాల నిర్ణయములనుకలిగి బయలుదేరుచుండి ముగఁదోచుచున్నది. పంచాంగముఁదెలిసిన పులియేకాఁబోలు? కాలముఁదప్పకుండఁ జేరి తనస్నేహములకు లోటుకలుగకుండునట్లు ఈగాదిపండుగకై బిడ్డను తీసికొనిపోవునొక మంగలినికొట్టి గాయపర్చినది. ఒకనాఁటి పండుగ సమునకై బిడ్డను తీసుకొనిపోవు మంగలికేగాక వానిబంధువులందరికిని నాటి సంతోషానందములను దప్పించుటే గాక పెక్కుదినముల ఆయాసముఁగలిగించి తనవిడిదిలోఁబోయిఁగనున్నది ప్రజలపనిపాటులకు అంతరాయముగనున్నది. పెబ్బులులను, భల్లూకములను జింకలుగాఁ జంచివేటాడఁగల పద్మనాయక ప్రతాపవంతులు మ.రా.రా. శ్రీ నరసింహారావు (రామవరపు) దొరగారు శ్రమయనక దానిబరిమార్చి యీపురవాసులకృతజ్ఞతకుపాత్రులయ్యెదరుగాక!

ఇట్లు
తిర్మలగిరి, ౩౦ మార్చి ౪౧ | కుక్కునూరు పాపిరెడ్డి-

ధర్మశాలలు ధనవంతులకా?

మహబూబునగరం, ౧-౪-౧౯౪౧

ఈ పేటలపల ఒక పెద్ద శివాలయము, రెండు ధర్మశాలలు లక్కాకులవారిదొకటి సత్తూరివారిదొకటియున్నది ఈ ప్లేగుసమయములో బయలు వెడలినవారికి చాలాసహాయపడినవి. ఊరిలో ఒక ధర్మశాల పురాతనమైయున్నను ఎందరో బీదబాటసారులకు ఉపయోగపడేది కాని ప్రస్తుతము కొందరుసాహుకార్లు చందాలను ప్రోగుచేసి ఉన్న ధర్మశాలనుపడగొట్టి రెండుమూడు గుళ్లు కట్టించి ధర్మశాలను విశాలంగా కట్టించవలయునని యోచించి శ్రీ యం. నారాయణరావు వకీలుగారి అధ్యక్షమున ఈపనిని ప్రారంభించిరి. క్రొత్త గాబుని యానుతీసి రెండు గర్భగుళ్లు తయారుచేసిగూడ రమారమి సంవత్సరములు కావచ్చెను కాని ఆపని అంతవరకే నిలిచియున్నది. నలుప్రక్కల గోడలు కూడ భూమిమట్టమగుచున్నవి. గ్రామములోని ధర్మశాలస్థితి ఇది.

మొన్న టివరకు సత్తూరివారి ధర్మశాలలో తహసీలు పేష్కారుగారు వాసముచేయుచుండిరి. ఇప్పుడు అందరు ధనవంతులే పాల్గొనియున్న స్థలములాక్రమించుచున్నారు. తక్కిన ధర్మశాలల గతి కూడ ఇంతే. పెద్ద శివాలయములో సైతము పైస గలవారే వాసముచేసినారు. కాని బీదలకు తగిన అవకాశముచిక్కలేదు బాటసారులకు నివాసము చేయుటకు స్థలము సంకోచమే?

లోకల్ ఫండువారి లైట్లనష్టయి

ఈనగరమునకు సమీపముగా అన్నీ గుట్టలే. ఈగుట్టలప్రదేశములో మెకములు నివసించుచుండును గ్రామములో ప్లేగువచ్చినదను సివిల్ సర్జనుగారి బెదిరింపుచే ఒకరినిచూచి ఒకరు బయలు వెడలిన బీదజనులగొర్రెలను, పశువులను, మెకములుపట్టుకపోవడమేకాక ఈవేసవికాలములో పిల్లలను బయటకేసుకొని ఉండుటచే పిల్లలనుగూడ ఎత్తుకపోవునోయను భయము ... చున్నది.

ఇంతవరకు లోకల్ ఫండువారు క్యాంపు వద్ద లైట్లఏర్పాటేమియు చేయలేదు. పదిక్యాంపులు ఉండినస్థలములలో ల్యాంపులు, ఇంతకెక్కువయుండుస్థలములలో పెట్రోమ్యాక్సులైట్లు ఏర్పాటుచేసిన బాగుండును. గుడిసెలలో దీపములు పెట్టడముకూడకష్టమే? ఎందుకన గుడిసెలంటుకొనునేమోయను భయము. ప్రస్తుతము వెన్నలదినములు కాకపోయినను, వెన్నెలరోజులలో గూడ రాత్రులంతా వెలుగుల్యాంపు ఏర్పాటు కావలయును.

బీదల శ్రేయోభిలాషి

కోరింతదగ్గు

కుటుంబవృక్షానికి ఆధారులైన పిల్లలను ప్రతిసంవత్సరము వేలకొలదిగా రాత్రింబవళ్లు బాధించి, తన పొట్టను బెట్టుకొనుచున్న భయంకర రోగము "కోరింతదగ్గు" నుండి పిల్లలను రక్షించి ప్రాణదానము చేయుటకు విశేష వ్యయప్రయాసలతో కనిపెట్టబడియున్నది.

"స్టాక్సువారి 'హూపింగ్ కాఫ్ స్పెసిఫిక్'"

మందు ప్రారంభించిన మూడవరోజునాటికి వాంతులుగాని, ఆయాసముగాని డొక్కలు ఎగురవేయుటగాని లేక బిడ్డలకు యథాప్రకారమైన ఆరోగ్యము గలుగును. రాత్రిళ్లు నిద్రాభంగము గలుగజేయదు. మూడు మాసములు చికిత్స అక్కరలేదు.

దొరుకుస్థలములు

హైద్రాబాదు: కింగ్ అండుకంపెనీ, అబ్జలుగంజు
సికింద్రాబాదు: సీ. మూల్ చెంద్ అండ్ కో స్టేషన్ రోడ్
వరంగల్: రవ్వా లింగయ్యగారు, చౌరస్తా
కొత్తగూడెం: సేమ్‌రోజ్ బైరాంజీ, అండుకో ఖమ్మంమె
కావేటి బాలయ్య అండుసన్సు తయారుచేయువారు.
(జి. యస్. స్టీర్సు అండు కంపెనీ మదరాసు

అమ్మతల్లికి అమోఘమైనమందు

యీరోజులలో ప్రతిచోట అమ్మతల్లి ప్రారంభించుచున్నది. గతసంవత్సరములవలెనే కవేలమందిని తనపొట్టను బెట్టుకొనును కొందరిని వికారరూపులుగాచేయును. ఈ అమ్మతల్లి వ్యాధి అనగా (మసూరి విస్ఫోటకము) ఆటలమ్మ పొంగు వెంపువ్వులవలెనే ప్లేగులవలెనే అంటువ్యాధిగాని కేవలము అమ్మతల్లికి కోపంవచ్చి యీమశూచికవచ్చుటకాదు ఇంగ్లీషులోను ఆయుర్వేదములోను, హోమియోపతి యూనాని వైద్యశాస్త్రములలో సంగతులుగలవు. ఈ వేసంకాలపురోజులలో గతమాసములలో (శీతకాలపు) శ్లేష్మవృద్ధిచేయీ వేసంగిరోజులలో రక్తమునకుడుకుడుదగిలిరక్తంచెడి నిప్పకాలినచోట బొబ్బ (పొక్కు) పుట్టునట్లు దద్దు, జ్వరం, దగ్గు, శరీరంబరువుగా నుండుట గుల్లలుపోయుటసహజమని వైద్యశాస్త్రములన్నియు ఒకేతీరుగాఘోషించుచున్నవి. అంతేగాని అమ్మతల్లికి మున్నపోతులు మేకలు కోళ్లు బలియిచ్చినంతమాత్రమున తగ్గెడివ్యాధికాదు కొంటెపూర్వపు మూఢాచారంపూర్తిగావదిలిపెట్టి శాస్త్రయుక్తమైన మందులువాడినయెడల అమ్మతల్లికి ఏమియు కోపంరాదు మీ పిల్లలయిప్పటికి మూఢత్వమువదలి మంచిబుద్ధిమంతులైనారని సంతోషించి మిమ్ములను మీపిల్లలను ఆశీర్వదించి మందువాడినందుకు పరమానందముపొంది మీయింటిదరికి రాకుండాయుండును గనుక మీచుట్టుప్రక్కలగ్రామాదులలో అమ్మతల్లిపొంగు ఆటలమ్మ వెంపువ్వు, దద్దు వున్నయెడల మామందును ఒకసీసాదగ్గరముంచుకొనుండుకొ నిజ్వరం దగ్గు శరీరంబరువు. రొమ్ముభారంగా కనిపించిన వెంటనే 2-3 పూటాదులు మందు త్రాగినచో గానే ముఖంవగైరా రొమ్ముభారంగు జ్వరం దగ్గువగైరా బాధలన్నియు తగ్గి అమ్మతల్లిట్టుగాని పిల్లలకు పొంగు ఆటలమ్మగాని చూపదు 2-3 రోజులలో ఆరోగ్యముకలుగును అసలుయీ వ్యాధియీయు ... నేరదు అనగా ... సేవించిన ప్రతివారికి అంటనేరదు నిర్భయంగా సుఖంగానుండవచ్చును-డబ్బుకొరకుగాని అమ్మతల్లికి కోపంవచ్చునని కాని మూఢనమ్మకములో నున్నవారికి గాని ఎంతధనవ్యయ కష్టసుఖము ప్రాప్తమగునో తెలియునిదికాదు ఇంతకంటె వ్రాయుజాలము. సీసా ఒకరికి సరిపోవునది రు 1 ముగురికి రు 2-8-0 అయిదుగురికి రు 4 లు ఖర్చులు. పోస్టుఖర్చు 0-8-0 2-3 పూటలలో మందుసేవించిన ప్రతివారు సుఖముగానుండగలరు. యీరోజుల్లో ప్రతివారు గోరుచుండుటచే మందుసీసాలు సప్లయిచేయలేకున్నాము. గనుక ఖర్చులకుసహా వారకం రేటుప్రకారం ఖరీదున్న ధంగిఖర్చున్ను ముందుగా మనిఆర్డరుచేసినవారికే మందుసీసాలు అపూట పంపగలుగుదుము,

డాక్టర్ రత్నం అండుసన్సు. మెడికల్ హాల్
352 బి. మలకపేట, హైదాబాదు.
డాక్టర్ సుబ్రహ్మణ్యం బ్రాంచి:-- మనోహర్ సినిమా ఎదుట-శికిందాబాదు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనువారికై
సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాము బాండ్లుకోరిన మొత్తములో (సేకడ) ౧౦ంతు ముందుగా చెల్లింపవలయును రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలుగాను పూరముచెల్లింపవలయును

(4) బాండు విలువనుపూర్తిచేయుటకై చెల్లింపడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండుమొత్తముపూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశత 2 1/2 వడ్డి ఆగిపోయి, బాండు యివ్వబడినతేదినుండి సరియైనవడ్డి చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అమ్మదలచినయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియుకమీషను లేకుండ కొనియిచ్చి దానిపైయింకా చెల్లించవలసినపైకమును పట్టుకొని మిగత పైకమునిత్తురు

హైదరాబాదు-దక్కన్ | మేనేజరు.
28-8-40 | కె. జె., వికాజీ

వెలువడినవి | తగ్గింపుధరలు | త్వరపడుడు.

(1) కాలచక్రము అను కలియుగమార్పులు

1-8-43 న కలియుగాంతముకాదు. కృతయుగప్రారంభముకాదు వీరభోగ వసంతరాయలు కలికిభగవానుడు అవతారపురుషులని జీవితచరిత్ర వెల 0-7-0

(2) చైతావని కృతయుగప్రారంభము
1-8-43 కలియుగాంతం

వీరభోగవసంతుడకే కలికిభగవాను డవతరించెను వెల 0-4-0

(3) హైద్రాబాదు స్టేట్ డైరీ

శ్రీవృష సంవత్సర పాకెటు ... పంచాంగము 100కి రూ 3-0-0 మావద్ద కొద్దిప్రతులుమాత్రమేగలవు, కావున కావలసినవారు తెప్పించుకొనవలెనని కోరుచున్నాము

ఇట్లు
శ్రీరామా బుక్కుడిపో,
400 మార్కెటువీధి, శికింద్రాబాదు దక్కన్.

డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి దివ్యసుధలు

ఆనందసుధ	8 ఔ	రు 2-8-0
సుధాకస్తూరివటి	50 మా.	రు 0-8-0
బాలసుధ	50 మా.	రు 1-0-0
సుధానిధి	60 మా.	రు 4-0-0
సర్వామృతము	60 మా.	రు 4-0-0
స్త్రీసుధ	60 మా.	రు 3-0-0
సర్వసుధ	60 మా.	రు 10 0-0
రత్నసుధ	60 మా.	రు 4-0-0
ప్రమేహసుధ	60 మా.	రు 4-0-0
ఆరోగ్యసుధ	60 మా.	రు 4-0-0
ప్రదరామృతము	60 మా.	రు 4-0-0
దివ్యామృతము	60 మా.	రు 4-0-0
దివ్యసుధ	60 మా.	రు 4-0-0
అజీర్ణసుధ	100 మా.	రు 6-0-0
జ్వరసుధ	100 మా.	రు 5-0 0
విషమజ్వరసుధ	60 మా.	రు 5-0-0
సిద్ధమకరధ్వజమాత్రలు	40 మా.	రు 10-0-0
మకరధ్వజమాత్రలు	60 మా.	రు 10-0 0
పూర్ణచంద్రోదయమాత్రలు	40	రు. 6-0-0
వసంతకుసుమాకరమాత్రలు	60	రు 10-0-0
మహానారాయణతైలము	4 ఔ.	రు 1-8 0
మహాచందనాదితైలము	4 ఔ.	రు 1-8 0
భృంగామలకతైలము	4 ఔ.	రు 0 12-0
మాదీఫలరసాయనము	4 ఔ.	రు 0-12-0

బా-బా వాటర్
(రిజిష్టర్డు)
తల్లులకు నమ్మకమైనది
పిల్లలకు ప్రీతిఅయినది

పిల్లలనుబలిష్ఠముగచేసి సర్వదా ఆరోగ్యముగ నుంచుటకు దీనిని ఉపయోగించుడు, కడుపునొప్పి, అజీర్ణమును నివారణచేయును. త్రాగుపాలను జీర్ణముచేసి వారి పలువరుస చక్కగా వృద్ధిచేయును.

ఏజంటు.—
జి. రోహిల్ బ్రదర్సు
సుల్తాన్‌బజారు, హైద్రాబాదు దక్కన్.

Use
Ba-Ba Water The Elixir for Infants

యుద్ధసన్నాహాలపట్ల ముస్లింలీగు వైఖరి

"రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాలలో అధిక భాగం అధికారము యివ్వనిదే సహకారముజరగదు"

మహమ్మదాలి జిన్నాగారి ప్రకటన

కొందరు కేంద్రశాసనసభా సభ్యులు ఇండియాలోని సైనికశిబిరాలను యుద్ధ సామగ్రినిర్మాణశాలలను చూచుటకై పోవలెననియు, ముస్లింలీగుపక్షము ఇద్దరుశాసనసభ్యులనుపోవలెనని ఇందుచేసూచించవలెనని ఇండియాప్రభుత్వరక్షణశాఖకార్యదర్శిగారు జిన్నాగారికివ్రాయుగా జిన్నాగారు ఇట్లుసమాధానము వ్రాసినారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వములలో మాకు ప్రధానమైనభాగమిచ్చినిదే యుద్ధసన్నాహ కార్యములలో పాల్గొనుటకై ముస్లింలీగు గాఢ్యతఃహించదని ఇదివరకే మేము తెలిపియుంటిమి.

ఈలేఖ్యనము చూడగా మీరుమరల మమ్ముల నుఇందులోనికి ఆకర్షింపగోరుట కొక తంత్రము వలె కనిపించుచున్నది. ఇటువంటి చిల్లరచిత్రాలవల్ల మీరు సంపూర్ణసహకారమును మీరుసంపాదింపజాలరు, మా సహకారముకావలసినచో మమ్ములను ప్రభుత్వాధికారంలో సమాన భాగస్వాములుగా మీరుతీసుకోవలెను. అధికారంలో పాలివ్వకుండా ఇద్దరుశాసనసభ్యులను ఈ ప్రదర్శనము చూపించినందువల్ల యెట్టి ప్రయోజనమును ఉండదు. కనుక మీరు కోరినట్టు ఇద్దరుసభ్యులను పంపించెబాధ్యతను నేను సహింపజాలను"

ప్రజాపాలన సంస్థలఎన్నికలు

హిందూమహాసభఆశయాలు

డాక్టరు వరదరాజులునాయుడుగారి ప్రకటన

అఖిలభారత హిందూమహాసభ ప్రధానకార్యదర్శి డాక్టర్ పి. వరదరాజులునాయుడుగారు చేసినఒక ప్రకటనలో ఈ క్రిందివిధముగనున్నది.

"మద్రాసు కార్పొరేషనుస్థానములకు, మద్రాసు రాజధానిలోని ఇతర స్థానికసంస్థానములకు హిందూమహాసభపక్షమున మీరుపోటీచేయుటకై అభ్యర్థులువచ్చుచున్నందుకు నాకుసంతోషముగుచున్నది.

ఇప్పటికి కేంద్రశాసనసభలలో మూడుస్థానాలలో (ఒకటిబొంబాయివారికి రెండుసంయుక్తరాష్ట్రమువారికి) హిందూమహాసభ అభ్యర్థులు గెలిచినారు. మద్రాసు కార్పొరేషనులోకూడా మాఅభ్యర్థులుగెలుతురని నేనుఆశించుచున్నాను.

మహాసభసూత్రాలు

'దేశస్వాతంత్ర్యసాధనలో హిందూమహాసభ కాంగ్రెసును ఎదిరించదు బలపరచును. హిందువులనుకట్టుదిట్టముగా చేయుటయే హిందూమహాసభఆశయము.

'ఈఆశయముయెదిరించేవారినే హిందూమహాసభయెదిరించును. నేడుజస్టిసు పక్షమువారుముస్లింలీగుతోకలిసి హిందూజాతినికించపరచుచుండా, రాజకీయస్వాతంత్ర్యమురాకుండా అడ్డుపడుచున్నారు. కనుక అట్టివారినిఓడించుటమాకర్తవ్యము

భారతీయుల వలసను అరికట్టు బిల్లు

సింహళం స్టేట్‌కౌన్సిల్‌లో రెండవతూరి ఆమోదము

కొలంబో

సింహళీయులు సింహళంలోనికి వలసరాకుండా నిర్బంధించెనిమిత్తమై అక్కడి స్టేటుకౌన్సిలులో ప్రతిపాదించబడిన బిల్లుకు అనుకూలంగా ౨౯వోటులు వచ్చినవి. ప్రతికూలంగా ౧౨ వోటులువచ్చినవి, బిల్లుకు ఇంక సెలెక్టు కమిటీలో విచారణకుపోవును.

కమిటీవారు అవసరమైన మార్పు లన్నిటిని పూర్తిగా ఆలోచించగలరనియు ఇండియాతో స్నేహము నిల్పుకొనుటకు తగిన ఉపాయాలన్నియు అన్వేషించగలరనియు ప్రధాన కార్యదర్శి వోడన్ గారు చెప్పిరి.

ప్రకటన

ఆజాదపత్రరు నిజామతు అబుకారి ముల్కి సర్కారుఆలీ

ఆందనీసేంది జాగీరాతు నేమాహిక్ స్తుమువ్వం స్నం౧౩౫౦ఫసలిచెక్కులయొక్క తకుసీం మొదటిసారి చ౹౮)లాగాయతు చ౧౨ ఖుర్దాద్ స్నం౧౩౫౦ సా॥ రెండవసారి చ౧౫ఖుర్దాదు స్నం౧౩౫౦ సాలు మూడవ సారి చ౧౭తీరు స్నం౧౩౫౦సాలు దప్తరుయొక్క వేళలయందు మహకమేమాజాలోకాగలవు కావున యావన్మంది జాగీరుదారు వమత్తేదారు సా॥ గార్లు మొకర్రరా తారీకులలో చెక్కులుపొందగల యేర్పాట్లు చేసుకునవలెను మొకర్రరా తారీఖులలో చెక్కులు పొందనిపక్షమున బాకివుండబడిన చెక్కులు కిస్తుసెమాహిసువ్వం స్నం౧౩౫౦సాలుతో యివ్వబడును

మగహ్‌దస్తఖత్
మదద్ గారీనాజం

పంజాబుసిక్కులకు ప్రధానమంత్రి హెచ్చరిక

లాహోరు, మార్చి 27

సిక్కులు ఏప్రిల్ 4 వ తేదిన సార్గోథా వద్ద "మోర్చా" ప్రత్యక్షచర్య చేసెదమని బెదిరించిరి. వారుకోరినషరతులిట్లున్నవి:—

(1) జాత్కా మీద నిర్బంధాలు కనీసముప్రభుత్వసంస్థలలోనైనను తొలగించవలెను (2) నిర్బంధ ప్రాథమికవిద్యాశాసనము చేయు పంజాబీభాషాబోధనకు భంగము రాకూడదు (3) అసెంబ్లీలోవున్న అధికసంఖ్యాక సిక్కుసభ్యులకామోదం లేనిదే, జగత్ సింగు గారు ప్రతిపాదించిన శాసనము ఆమోదించబడునట్లు ఏంచరాదు సిక్కుమతసమస్యలకుసంబంధించిన విషయాలన్నిటి పట్లను ఇటి పద్ధతి నే పాటించవలెను. (4) జిల్లామేజిస్ట్రేటు ఆజ్ఞ అతిరస్కరించి సార్గోథావద్దఅరెస్టయిన వారినందరినివిడుదలచేయవలెను.

ప్రధానమంత్రిగారి సమాధానము

జాత్కావిషయములో తానుప్రధానమంత్రి పదవిలోకివచ్చినప్పుడే పద్ధతిఅమలులో వుండెనో ఆపద్ధతియే ఇంకను అమలుజరుగుచున్నదనియు శేఖరేబడంబడికకుదురువరకు ఇదిమారదనియు పంజాబుప్రధాని సర్ సికందరుహయాత్ ఖానుగారు చెప్పిరి. సిక్కులుహిందూసభ్యులుకలిసి ఒకతీర్మానముకుదుర్చుకొన్నచో ఇతరసంఘాలవారలు అందు కామోదించినట్లు తానుచూడగలనని వారవిరి సార్గోథా ఖైదీలవిడుదలగురించి వారిట్లుచెప్పిరి ఈ విషయంలోనింకను న్యాయస్థానవుపున్నది. కఠించినదానికి సిక్కుప్రతినిధులు పశ్చాత్తాపము తెలిపి ఇకముందుఅట్టిపనులు జరుగకుండచూచెదమనివాగ్దానముచేసినచో అభియోగములు ఉపసంహరించుకొనబడునట్లుచూడగలననిరి. సిక్కులుప్రత్యక్షచర్యచేసెదమనివార్తాపత్రికలలో ప్రకటించబడినసమాచారములు అసత్యమైనచో బాగుండునని నాఆశకాని అదినిజమై అట్టిచర్యలకు సిక్కులు దిగుచో మాప్రభుత్వమువారు తాముచేయవలసినవాక్రియంతయు చేయక మానరు—అని పంజాబుప్రధానిగారుచెప్పిరి

సార్గోథావద్ద పోయినజనవరి రవతేదిన అరెస్టుచేయబడిన సిక్కు, లు మార్చి౨౨వతేదిన షాహపూరుజిల్లాజేలనుండి విడుదలచేయబడినారు, సిక్కుల ప్రతినిధులుకొందరు ఆజిల్లామేజిస్ట్రేటుకు తృప్తికరమైన మాటయిచ్చినారట

జర్మనుచర్యను రుమేనియా ప్రధాని గర్హించుట

రుమేనియా ప్రధానిఅంటోనెస్కూ గారు ఇన్నాళ్లుజర్మనీకి లొంగివుండిరి. కానిఇప్పుడొక క్రొత్తకథవినవచ్చినది." రుమేనియాకుజరిగినఅన్యాయము తొలగించబడువరకు రుమేనియాలో శాంతి ఆసేదిఉండదు జర్మనీ తెచ్చిపెట్టిన పరస్థితిని నేనుగాని, ప్రజలుగానిసహించము. జర్మనీనిర్బంధము వల్ల ఆపరిస్థితికి పూర్వముఅంగీకరించబడెను అనివారు ఒకఉపన్యాసంలో చెప్పినారట. ఇదే నిజమైతే జర్మనీ రుమేనియానుండి ట్రాన్సిల్వేనియాను హంగరీకిఇప్పించినందుకు రుమేనియాలో ఆశాంతిమరలపొంగిఅల్లరులుకావచ్చుననితోచును రుమేనియాలోసైనికాధికారుల పెత్తనముపోయి సివిలియను అధికారులపాలనక్రమములోనే ఏర్పడగలదని ఒకవార్తవచ్చినది.ఇదికూడనిజమేఅయితే సంతోషించవలసినసంగతియే స్పెయినునుంచి పారిపోయినప్రాత రుమేనియారాజా కరోలుగారు తన ప్రియురాలుతోసహా దక్షిణఅమెరికాఖండంలో నిరాజ్యముగుచిలీలో తలదాచుకొనుటకు అక్కడి ప్రభుత్వమువారు అంగీకరించినారట.

బ్రిటన్ పక్షాన చేరండి

హిందూ మహాసభ కార్యదర్శి సలహా.

మద్రాసు, మార్చి 27—

నిన్న సాయంకాలం కపాలీశ్వరస్వామి ఆలయం ఎదుట జరిగిన బహిరంగసభలో డాక్టరు పి. వరదరాజులు నాయుడు గారు ఉపన్యసిస్తు యీకష్టసమయంలో హిందువులు, హిందూ ముస్లిం సఖ్యతతో నిమిత్తం లేకుండా, బ్రిటనుతో మైత్రిచేసుకోవాలని హెచ్చరించిరి.

హిందువులు ముసల్మానులు ఏకమైతే బ్రిటను అధికారాలు వదులుకొనేలాగ చేయగలుగుదురు. కాని ముసల్మానులు కాంగ్రెసులో చేరకుండా, దేశంలో ముస్లింపరిపాలన స్థాపించప్రయత్నించుచున్నారు. కనుక అందువలన హిందువుల, ముస్లిములతో సఖ్యతాప్రయత్నాలు వదలుకుని బ్రిటనుతో మైత్రి ఏర్పరచుకోవలెననిరి.

వసంతకుసుమాకరం
మధుమేహము.(Diabetes)
అతిమూత్రము.రాచకురుపులు.మొదలగు
సకలమేహవ్యాధులకు దివ్యౌషధము.
తులం.కల్కారు.రు 20/-
వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు.
బ్రాంచి:-సికింద్రాబాద్.6 26.కింగ్స్‌వే

గాంధిమహాత్ముడు
[రెండుభాగములు]
రాజకీయముగను, సాంఘికముగను ఆర్థికముగను అధోగతిపాలై దానినలుగ జీవించుచు, అధర్మములపాలై, ఆత్మగౌరవము, శక్తియు గోల్పోయి, స్వయంశక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకు
"ఎప్పుడెప్పుడ ధర్మము వృద్ధిజెందునో దానిని బోకార్పుటకై జన్మించుదు"నని శ్రీకృష్ణుడు వక్కాణించినటుల
మహాత్మా గాంధీ అవతరించెనని సాదృశ్యము గాపరిశోధించి నిరూపించివ్రాయబడిన అద్వితీయమైన గ్రంథము.
శ్రీ. డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అమూల్యమైన "తొలిపలుకు" గలదు. వెల ౧౨ అణాలు.
దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

ఈనోస్
"ఫ్రూట్ సాల్ట్"
సేవించి
కడుపు నందలి
నొప్పులను
నివారించుడు.
ENO'S FRUIT SALT

కురుపులు
6 రోజులలో నయమైనవి
అని వాడినవారు కృతజ్ఞతాపూర్వకముగా వ్రాయుచున్నారు.
నాచేతులకు, రొమ్ముపైన అనేకరకములుగా కురుపులులేచి బాధపడుచుంటిని. వాటికన్నిటికి జర్మెక్సు బాగా పట్టించితిని. చితికిన కురుపులు ఆరేదురోజులలో ఎండిపోయినవి. అప్పటికి చితకకుండా యున్నవన్నియు అదేవిధముగా బాధలేకుండా అదేమందుతోనే మాడిపోయినవి.
(సం) సి- యం. భక్తర్
23—6—39 మద్రాసు
ఏజంట్లు
జె. ఫాస్ట్ & కో
సికింద్రాబాదు
Germex
జర్మెక్స్

భాగ్యవంతులు గండు
నిజాంరాష్ట్రమున ప్రకటింపబడు ఏకైక వ్యవసాయపంచిక
హైదరాబాదు ఫార్మర్
ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషలలోకలిసి ప్రకటింపబడును
దీనికి చందాదారులై
వ్యవసాయాభివృద్ధికి, పైరులకుకల్గు చీడలు, పురుగులబాధలనుండి రక్షించుకొనుమార్గముల తెలుసుకొనుడు. ఎక్కువధనమును సంపాదించుటకు ఎట్టివ్యవసాయపద్ధతుల నవలంబించవలయునో. ఎట్టివిత్తనము లుపయోగించవలయునో తెలుసుకొనుడు.
హైదరాబాదు ఫార్మరు
తమకు యీవిషయముల నన్నింటిని విశదపరుచగలదు
యీవిషయ పరిజ్ఞానము తమకు ఐశ్వర్యము చేకూర్చును
సంవత్సరముచందా పోస్టేజీ రు 3/- మాత్రమే. వి.పి.చార్జీలు వేరు. ఎసోసియేషన సభ్యులకు యీ సంచిక ఉచితము. సభ్యత్వచందా సంవత్సరమునకు రు 5/- మాత్రమే.
యీరోజే యీక్రింది విలాసమునకు వ్రాయుడు.—
గౌరవకార్యదర్శి,
హైదరాబాదు ఫార్మింగ్ ఎసోసియేషన్
మ.ఖు.వ. నిజాంప్రభుత్వ వ్యవసాయశాఖ, సైఫాబాద్ గూడ, హైదరాబాదు-ద.

ప్రజల నమ్మకమే
'ఓరియంటల్' ను
భారతీయ భీమాకంపెనీలలో అగ్రస్థాన మాక్రమింపజేసినది
అమలులోయున్న పాలసీలు 31-12-29 తేదివరకు రు 79½ కోట్లకు పైగా
ఆస్తులు ... ... ,, రు 25½ కోట్లు
సంవత్సరాదాయము ,, దాదాపు4½ కోట్లు
భీమాయందుత్తమమైన పద్ధతులను తెలిసికొనుటకు
మాప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయుడు.
బ్రాంచి సెక్రటరీ
ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎష్యూరెన్సుకం- లిమిటెడ్
సరస్వతివిలాస్, లక్ష్మీరోడ్, పూనా సిటీ
లేక
ఆక్టింగ్ యిన్‌స్పెక్టర్
నెం- 923, గుల్బాగ్, అబిడ్‌రోడ్. హైదరాబాద్-దక్కన్
హెడ్డాఫీసు-బొంబాయి ఇండియాలో స్థాపితము 1874

భారతప్రభుత్వ సైనికశాఖ వైఖరిలో మార్పు

శాసనసభలో సర్వసేనాని ప్రకటన

(క్రొత్తఢిల్లీ మార్చి ౨౮

నేటిదినం స్టేటుకౌన్సిలులో బడ్జెటు ఆమోదించబడినది.

మొదట లాలా రామశరణదాసు గారు భారతీయుల అదరణవిషయములో భారతప్రభుత్వ వైఖరి శాలలోచనీయముగా ఉన్నదనిరి. అందువలన కలిగిన అపఖ్యాతి తప్పించుకొనుటకు ప్రభుత్వము యత్నించవలెననిరి.

దేశరక్షణశాఖపై బయలదేరిన విమర్శలకు సర్వసేనాని సర్ క్లాడ్ ఆచిన్లాకు గారు సమాధానమిచ్చిరి.

దేశరక్షణశాఖతో శాసనసభాసభ్యులకు సంబంధం కలిగించు సందర్భంలో యిదివరకు తాము యిచ్చినవాగ్దానాల ప్రకారమే నడుచుకొనుచున్నామని సర్వసేనానిగారు తెలిపిరి. దీనినిగురించి త్వరలో ఒక ప్రకటన కావించెదమనిరి. సైనికులను క్రొత్తగా చేర్చుకొనునప్పుడు బ్రిటిషు భారతీయ భేదము పాటించుచున్నారనుమాట నిజముకాదనిరి. తాము భారతదేశములో సర్వసేనానిగా పనిచేయుచున్నంతకాలము అటువంటి నేరములు జరుగనీయమనిరి.

ప్రజల సామర్థ్యమును, అనుకూలమును బట్టి వారిని సైన్యములో చేర్చుకొనుచుండగలమనిరి. యుద్ధానంతరము భారతీయసేనలు పునర్నిర్మాణము ఎట్లుండునో తాముగాని యితరులుగాని సూచన చేయలేమనిరి.

యుద్ధపరికరాలనిర్మాణము చేయు ఫ్యాక్టరీలలోను, యుద్ధపరికరాలు నిలవచేసే ఆయుధాగారాలలోను భారతీయోద్యోగులు కొద్దిమంది మాత్రమే ఉన్నట్లు సర్వసేనాని గారు ఒప్పుకొనిరి. తగినసామర్థ్యము, యోగ్యతగల భారతీయులు లభించుటలేదనియు యోగ్యతగల భారతీయులు లభించుచో వారిని గ్రహించుటకు ఎంతమాత్రము అభ్యంతరము లేదనియు సర్వసేనానిగారు అభయమిచ్చిరి

యూనివర్సిటీ ట్రెయినింగు దళాలను యుద్ధసేనలకు ఉపయోగించుకొనుటను గూర్చి ఆలోచనలు జరుగుచున్నవనిరి. దీనినిగురించి కూడా త్వరలో ఒక ప్రకటన చేసెదమనిరి దేశరక్షణశాఖనుగురించి సభ్యులు తెలిపిన అంశాలను తాము జాగ్రత్తగా ఆలోచించెదమనిరి.

రాజకీయ పరిస్థితులను గురించి పి. ఎన్. సప్రూ గారు ఒకగంటసేపు ప్రసంగించుచు ప్రతిష్టంభన నుకల్పించినందుకు ప్రభుత్వమును నిందించిరి.

ముస్లింలీగు పక్షమున హుసేన్ ఇమాం గారు ఇట్లనిరి. "స్వాతంత్ర్యవాదులు ఉదారముగా విరాళములు పంపినందుకు ప్రశంసలే వినిపించుచున్నవి గాని వారికన్న ఎక్కువ త్యాగముచేసి వ్యవహారము చేయుచున్న బీద భారతీయులను గురించి ప్రశంసమే జరుగుటలేదు. ఐరోపాలో విన దేశములు చీపురుపుల్లలవలె పడిపోవుచున్నను సంస్థానాధీశులు వందలకొలది సంవత్సరాలు పాలబడిన రాజీ హక్కులగురించి గొప్పగా చెప్పుకొనుట మానలేదనిరి.

బొంబాయితీర్మానమ్నుగురించి హుసేన్ ఇమాం గారు ప్రసంగించుచు సైన్యాయికారవర్గములో అన్ని స్థానాలలోను భారతీయులను ఉంచినంతమాత్రమున ప్రయోజనంలేదనిరి రాజకీయపక్షాలకు చెందిన ప్రతినిధులతో బాధ్యతనుపంచుకొనుటకు ప్రభుత్వం ఇష్టపడినగాని ప్రతిష్టంభన అంతముకాదనిరి.

ప్రభుత్వాన్ని, ముస్లిం లీగు మొదటినుండి ప్రోత్సహించుచున్నది. తరువాతముస్లిం లీగు తటస్థ వైఖరి అవలంబించినది. ఇప్పుడు లీగు ప్రభుత్వమును ప్రతిఘటించుచున్నది. ఇకమీద నిజమైనఅధికారాలు భారతీయుల హస్తగతముకాని [illegible] ప్రభుత్వముతో ముస్లింలీగు పోరాడు [illegible] ని హుసేన్ ఇమాం గారు అనిరి.

క్రొత్తపన్నులకు స్టేటుకౌన్సిలు ఆమోదము

(క్రొత్తఢిల్లీ, మార్చి ౨౮

క్రొత్తగా అసెంబ్లీలో ఆమోదితమైన చిత్తుశాసనాలను, నేటిఉదయం స్టేటుకౌన్సిలులో చర్చకుతీసుకొన్నారు.

బొగ్గుసుంకంమీద అదనంచార్జి తగ్గిస్తే ఆదాయం తగ్గిపోతుంది, కనుక అటువీలులేదని లాలా రామశరణదాసు గారి ప్రశ్నకు రైల్వే శాఖ సభ్యులు [illegible] జవాబు చెప్పిరి.

రక్షణసుంకములు

ఇనుము, ఉక్కువస్తువులు, వెండి జరీతీగలు, చక్కెరమీద సంరక్షణసుంకమును ఇకొకయేడాదివరకు పొడిగించవలెననుతీర్మానమును ఆలోచించవలెనని సర్ అలన్ లాయిడు గారు ప్రతిపాదించిరి.

చక్కెరమీద రక్షణసుంకం ఇప్పటికిని అధికంగావున్నదనియు, అందువల్ల వ్యవసాయదారులకు కష్టంగావున్నదనియు, చక్కెరఫ్యాక్టరీ పరికరములను దిగుమతిచేసుకొనుటకు సౌకర్యము తక్కువగుచున్న ఈదినములలో చక్కెరఅధికంగా ఉత్పత్తి అయి అపరిశ్రమయింకా క్షీణించకుండా చూడవలసినదనియు హుసేన్ ఇమాం గారనిరి.

దిగుమతిసుంకాలరేటులను క్రమంగా విచారించి నిర్ణయించెదమని సర్ అలన్ గారు చెప్పినందువల్ల అసెంబ్లీలో ఆమోదితమైన ప్రకారం ఇక్కడకూడా శాసనముఆమోదించబడినది. అనగా గోధుమలు, పిండిమీద రక్షణసుంకాలు మాత్రం ఇప్పటిలాగే ఉండును.

టైరులు ట్యూబులు

టైరులమీద సుంకాలువిధించేబిల్లును హుసేన్ ఇమాము, పి-యన్. డి. సప్రూ గారలు ఎదిరించిరి.

రక్షణసుంకముకాదని లోన్సుగారు వాదించారు. తుదకుమూడవసారి బిల్లుఆమోదించబడెను భారతీయులకు రాజ్యాధికారమును అంగీకరించలేదను కారణంచేత అదనపుబాకీల పన్నుచట్టము సవరణను కుంజ్రూ గారు యెదిరించినను అది ఆమోదించబడెను.

పత్తిధరలో తగ్గుదల

ప్రత్తి రైతులకు సహాయం అవసరమని ఢిల్లీ అసెంబ్లీలో తీర్మానం

(క్రొత్తఢిల్లీనుండి

ప్రత్తిధరలు, ముఖ్యంగా చిట్టప్రత్తి ధరలు తగ్గిపోయి కర్షకులు కష్టపడుచున్న [illegible] బ్రిటిషువారి కలవి మూడు నవరిలో బొంబాయియందు [illegible] ఒకచిన్నడిస్ట్రిక్ట్ కాటనుకమిటీవారు చేసిన సఫార్సులను అమలు పరచి అకస్మాతులోలగించవలెననియు గోవిందదేశముఖు గారు ఒకతీర్మానమును నేటి అసెంబ్లీలో ప్రతిపాదించిరి.

వాణిజ్యమంత్రి సర్ రామస్వామిమొదలియారు ఈసిఫారసులను ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని చెప్పినందున తీర్మానము ఉపసంహరించుకొనబడినది,

"యంత్రాలవల్ల తయారైనవస్తువులధరలను అదిమి పట్టినచో నా కాటకంలేదు. యిప్పుడుతగబడి కష్టపడుచున్న వ్యవసాయకుల నిట్లుకష్టపెట్టుట చాలాతప్పు" అనిదేశముఖు గారనిరి. బ్రిటిషుప్రభుత్వమువారు తమకుకావలసిన ప్రత్తినిఈజిప్టునుండి, వున్నసంయుక్తరాష్ట్రములనుండి తీసుకొంటున్నారే కాని భారతీయులకర్షకుని కెట్టి సహాయము చేయుటలేదని.

ఇక వేరుసెనగల విషయంలో బ్రిటిషుప్రభుత్వం తగవున దీనినికొనుచున్నవారికి టన్ను 1కి 10 పౌనులు, కెనడాదేశాలగా భారతీయ కర్షకులకు 7 పౌనుల [illegible] రెండున్నదనివారనిరి.

వాణిజ్యసభ్యుని సమాధానం

రాష్ట్రప్రభుత్వములు కోరుటవల్లనే ధరల కంట్రోలు పెట్టినాము, కానిలేకుంటేపెట్టక పోదుమారనియు, ఆహారపదార్థములమీద పెట్టినాముకాని ప్రత్తిమీద పెట్టలేదనియు వాణిజ్య మంత్రిగారుబదులు చెప్పిరి

ఆహారపదార్థాలధర పెరుగనిస్తే ప్రత్తికర్షకులతో సహా వ్యవసాయదారులకందరికి, లాభము కలిగినదని దేశముఖుగారు చెప్పిరి, వ్యవసాయదార్లకు కష్టాలకు ఆదరం ప్రభుత్వమువారి ఉద్దేశము కాదని వాణిజ్యమంత్రి గారు జవాబు చెప్పిరి.

బ్రోచిపత్తివంటి పెద్దపత్తిపెల తగ్గలేదనియు. చిట్టపత్తి వెలమాత్రమే తగ్గినదనియు, ఆ యొక్కడు పదేశాలకెక్కుమతికాలేమకనక, దానివెలతగ్గుటకు యుద్ధముకారణము కాదనియు, బెంగాల్ ...

పార్లమెంటులో భారతసమస్య

లండన్, మార్చి ౨౮

భారతదేశంలో యుద్ధయత్నా లెక్కువచేయువిషయమై నేటిదినము కామన్సుసభలో మాక్డోనాల్డు [కార్మికసభ్యుడు] గారు అడిగిన ప్రశ్నపై చర్చజరిగెను.

భారతదేశంలో యుద్ధయత్నా లధికముచేయుటకై అక్కడ ముఖ్యరాజకీయపక్షాల మధ్య ఇంకను మంచిసహకారము కనుకనట, బ్రిటిషు ప్రభుత్వము మరికొంత ప్రయత్నము చేయదలచివున్నదా అని మాక్డోనాల్డు గారు ప్రశ్నించిరి,

ఇండియామంత్రి అమెరీ గారు జవాబిచ్చుచు అట్టిసహకారము ఏర్పడునట్లు చూచుటకు ప్రభుత్వము చాలాఆతురపడుచున్నదనియు, అందుకై తనప్రయత్నము ఎంతవరకుసహాయపడకలదో అంతవరకు ప్రయత్నించుటకే ఎల్లప్పుడూకోరుచున్నదనియు చెప్పిరి. సర్ ఆల్ఫ్రెడ్ నాక్సు [కన్సర్వేటివు సభ్యుడు] గారు "ఎవరి సహకారం నిజంగా వుపయోగపడగలదో అట్టి భారతీయులందరు యుద్ధయత్నంలో ఇదివరకే సహకారము చేయుచుండుట నిజంకాదా?" అని అడిగిరి,

మాక్డోనాల్డు గారు "యుద్ధయత్నానికి గొప్పసహాయము చేయగలుగువారు చాలామంది భారతదేశంలో జెయిళ్ళలో వుండడం నిజంకాదా?" అని అడిగిరి.

అమెరీ గారందుకు "భారతీయులందరినుండి సహాయం పొందుటకే నేను ప్రయత్నించుచున్నాను" అనిరి,

సోరెన్‌సన్ [కార్మికసభ్యుడు] గారు జైళ్లలో వున్న భారతీయులందరిని విడుదలచేయు విషయమై అమెరీ గారు విచారించరా?" అని అడిగిరికాని దానికి జవాబు రాలేదు.

హైదరాబాదులో భారత సర్వసేనాని పరిశీలన

క్రొత్తఢిల్లీ, మార్చి ౨౮:

భారతదేశసర్వసేనాని సర్ క్లాడ్ ఆచిన్లెక్ గారు భారతదేశం అంతటను సంచరించి వివిధ ప్రదేశాలలో జరుగుచున్న దేశరక్షణప్రయత్నాలను, తీవ్రమైన ఆహాలను పరీక్షించి నేడే ఢిల్లీకి చేరుకొన్నారు.

[illegible] వారం సర్ క్లాడ్ గారు విమానంలో [illegible] బాదు, హైదరాబాదు, బొంబాయి, [illegible] కరాచీలకువెళ్ళి అక్కడ బ్రిటిషుసేనలు [illegible] పటాలములు తరిఫీదుపొందుచుండగా [illegible] రేవుపట్టణాలవద్ద కోస్తారక్షణప్రయోజనాకోటలు, విమానబలాలను పరీక్షించిరి.

[illegible] బాదులో మద్రాసు సైనికులకు అన్ని [illegible] నేర్పుచున్నారు బొంబాయిలోనా [illegible] వంతంగా అభివృద్ధిచెందుచున్నది, కరాచీవద్ద వందలకొలది భారతీయులకు శిక్షణ చేయుచున్నారు కరాచీలో డ్రిగ్ రోడ్డువద్ద భారతీయులకు విమానాలనుపనిగా బైసిరంగు [illegible] యోగించుట నేర్పుచున్నారు. హైదరాబాదులో కొన్ని సివిల్ సంస్థలు సైన్యములో చేరినవారికి ఒక్కొక్కవారికి [illegible] చోప్పున చేర్చుచని వారికి తొమ్మిదివారాలలోపున మోటార్లు నడుపుట, మరమ్మత్తు మొదలైనపనులు నేర్పుచున్నారు, ఇటువంటి సివిలుసంస్థలనుకూడా సర్వసేనానిగారు పరిశీలించిరి. బెంగుళూరులో క్రొత్తగా నిర్మితమగుచున్న విమానాలఫ్యాక్టరీకి సర్ క్లాడ్ గారు దర్శించిరి. రెండుమూడు నెలలలోపునే యీఫ్యాక్టరీలో తయారైన విమానాలు వెలువడగలవు, మోటార్లనిర్మాణానికి అవసరమైన భాగాలను దిగుమతిచేసి వాటిని చేర్చి కొత్తగా మోటార్లుచేయు వున్న తయారుచేయుచున్న ఫ్యాక్టరీలనుకూడా వారు సందర్శించిరి.

ఓమాలుచిల్లర ఖర్చులకు [illegible] బ్రిటిషుప్రభుత్వమువారు యెక్కువగానే తీసుకుంటున్నారనియు బోచిపెక్కప్రత్తి యుద్ధకార్యముల కవసరమగుచున్నట్లు [illegible] విస్తారంగా ఇక్కడనే తీసుకుంటున్నారనియు, [illegible] ఇంకా [illegible] వచ్చునని యు వాణిజ్యమంత్రి గారు చెప్పిరి

కాటనుకమిటీ సిఫారసులు

సెంట్రల్ కాటనుకమిటీవారి సిఫారసులకొన్ని వారములక్రితమే తమకుచేరినందువల్ల తానింకను పరిశీలించలేదని వాణిజ్యమంత్రి చెప్పెను, మిగిలిపోయిన మిగులు పత్తిని [illegible] ప్రభుత్వము వారు దీర్ఘంగా ఆలోచిస్తున్నారనిరి

ప్రత్తిసమస్య తీవ్రమైనదైతే [illegible] [illegible] ప్రభుత్వమువారు ఒక సభను [illegible] వాణిజ్యసభ్యుడు చెప్పెను.

అందుపైని దేశముఖు తనతీర్మానమును ఉపసంహరించుకొనెను [illegible] ఇచ్చెను ఇవాలి.

కాంగ్రెసుమీదికి హిందూమహాసభను త్రోలే యత్నము

యూరపీయ నాయకుని భేదోపాయము

లాహోరు, మార్చి ౨౮

లాహోరులో యూరోపియనుసంఘమువారి పంజాబుశాఖ సమావేశములో ఢిల్లీ అసెంబ్లీలో యూరపీయపక్షపు డిప్యూటీ నాయకుడైన సర్ హెన్రీ మెన్ మార్ట్రిసర్ గారు ఉపన్యసించుచు పాకిస్థానమనబడు దేశవిభజనవలన భారతదేశ సమస్యలు పరిష్కారం కావనిరి. కాని, ఇప్పటి కాంగ్రెసు పద్ధతి తగదనిరి,

"కాంగ్రెసుకన్న హిందూమహాసభ చాలా నిగ్రహంకనపరిచినది కనుక హిందూమహాసభవారికి ఎక్కువ బాధ్యతఉండును. మీరు కాంగ్రెసును సవాలుచేసెదరా? మీరు కాంగ్రెసువారు దేశములోని నిజ పరిస్థితులను తెలియపరచవలెను నియోజకవర్గాలలో హిందూమహాసభవారు కాంగ్రెసుతో పోటీచేసెదరా? లేకవారు కాంగ్రెసులోచేరి ప్రస్తుతమున్న అగ్రనాయకులతో పోరాడుదురా? హిందూమహాసభకు నిజంగా బాధ్యతాయుత ప్రభుత్వం కావలెనన్నచో యీపరిశోధన అను లోనుగానవలసి ఉండుననిరి,

దేశంలో ఒకకే ప్రపక్షమును ఏర్పరచటానికి సర్ తేజ్ బహదూర్ సప్రూ, సర్ జగదీశ్‌ప్రసాదు, సర్ ఎన్. ఎన్. సర్కార్ గార్లవలె అభిప్రాయపడుచున్నవారు ఆ సేకసేలమంది ఉన్నారనిరి.

ప్రతిష్టంభనకు బాధ్యత ప్రభుత్వంవారిదే

స్టేట్ కౌన్సిల్ లో పండిత్ కుంజ్రూ విమర్శ

(క్రొత్తఢిల్లీ, మార్చి ౨౮

నేడుఇక్కడ స్టేటుకౌన్సిలులో ఆదాయవ్యయ పత్రికమునుగూర్చి చర్చలు జరిగినవి.

బొంబాయితీర్మానమును అమలుజరగనిచో బ్రిటిషువారికి ఇండియాలో క్రమక్రమంగా మిత్రులు అంతరిస్తారనితగ్గిపోదురనియు చివరకు బ్రిటను ఇండియాను నిలబెట్టుకొనుటకు సైనిక పరిపాలన సాగించవలసివచ్చుననియు శ్రీనారాయణదాసు గారు చెప్పిరి.

బొంబాయితీర్మానాన్ని గురించి పండిత హృదయనాథ్ కుంజ్రూ గారు ఒకగంటన్నరసేపు ప్రసంగించిరి. ఈతీర్మానం మితమైన కోరికలు కోరినదే అయినను యీతీర్మానానికి ప్రభుత్వమువారు సమాధానమీయలేదు అనివారాకేపించిరి.

ఇప్పుడు రాజ్యాంగప్రతిష్టంభన ఏర్పడుటకు మూలకారకులు ప్రభుత్వమువారే, అందువలన ప్రతిష్టంభన సాగుచున్నంతకాలము తాముపై నాన్సుబిల్లును త్రోసివేయుటయో లేక దానికి ప్రతికూలంగా వోటుచేయుటయో యీరెండింటిలో ఏదో ఒకటిచేయవలసిఉండుననిరి, నిర్మాణపద్ధతులలో అసమ్మతి తెలియజేయుటకు మరొకమార్గములేదనిరి.

ఎక్కువబహుమానాలు!

ఫలమధికము.

రూ 1,500 లు "భాగ్యనగర పదబంధము" నెం. 3

ప్రథమ బహుమానము మీదేకావచ్చును: మీఅదృష్టము పరీక్షించుకొనండి. సులభమైన సమస్యలు, కొద్దిపాటికష్టము, నమ్మకమైనఫలితములు, కొద్దివిజ్ఞానమున్న మీరు పూర్తున్నస్థలమునుండియే రూ 1500 గెలుచుకొనుడు. సరియైనవారు పంపినవారికి రూ 80), ఒక తప్పునకు రూ 300 రెండుతప్పులకు రూ 150 లు.

ముగింపు తేదీ 25-4-41 / 21-7-50 F.

దీనితాలూకు సొల్యూషన్ "డక్కన్ క్రానికల్" పత్రిక డిపాజిటు చేయబడింది.

ఫలితాలు 1-5-41 / 27-7-50 F.

తెలుగుతల్లిలో చూడండి.

1 అ	ద్ర	2 ష్ట	3 ము	■	4	త	న	5 ము
	■	6		ము	■	■	7 ని	
8 స		ము	■	9 అ		10 కా	ర	ము
ము	■	■	11 క		■			■
■	■	12 తా		ము	■	■	13 ము	
14	15		లు	■	16	■	■	17 అ
18 రా	19	■	■	20	ష్ట	21 లు	■	
22 వ		■	23		■		■	
ము	జ	24	ర	లు	■	25 శ		ము

ఒకకూపను బ్రిటిషు 0-4-0 లేక హాలీ 0-5-0, కానినాల్గు కూపన్లు పంపేవారు వుచితముగా ఒకకూపను పంపుకోవచ్చును. కూపన్లు తెల్లకాగితములపై వ్రాసి ఎన్నైనా పంపవచ్చును. అచ్చుకూపన్లు కావలిస్తే 0-1-0 టపాలాబిళ్ళకు 12కూపన్లుపంపబడును. పనియార్డరు రసీదుకూపన్లతోనే జతపరచాలి. సికింద్రాబాదువారు మా ఆఫీసులో కూపన్లు అందచేసి రసీదు పొందవచ్చును. పోస్టలు ఆర్డర్లు క్రాస్ చేయకూడదు. తక్కిన నిబంధనలన్నియు, 21/3/41న తెలుగుతల్లిలో ప్రచురింపబడినవే. క్రొత్తపజిలు నెం 4 బహుమానాలు పొందినవారి పేర్లు 1-5-41న వెలువడే తెలుగుతల్లిలో చూచుకొనవచ్చును.

[illegible] ఒక అక్షరముగా పరిగణింపబడదు. జవాబుకొరకు 0-1-6 పోస్టేజిబిళ్ళ పంపాలి.

ఆధారములు (అడ్డము)

(1) జీవితంలో మనుష్యునియొక్క [illegible] మీద ఆధారపడియుంటాయి (5) ఏ పనికైనా మొదట అవసరము (6, [illegible]) (7) [illegible] చాలఎక్కువ (7) [illegible] (8) [illegible] (9) [illegible] గిస్తున్నారు (11) [illegible] (12) తాటిచెట్టు (13) పూర్వము (15) [illegible] ములు—చాలా అద్భుతములు (18) ఒకటిలోనుంచి (20) ఇంద్రుని యుద్ధసేనానాయకుడు, [illegible] (22) [illegible] చాలాకష్టము (23) [illegible] (24) — [illegible] (25) [illegible] పూర్వపు [illegible] ఎక్కువ

ఆధారములు (నిలువు)

(1) ఈపదబంధాలను విడదీయటానికి సాహిత్యవిజ్ఞానముతప్ప ఇది ఎంతమాత్ర మవసరములేదు. (2) ఇదికలిగినప్పుడుగూడ చలించనివాడే ధీరుడు (కలగలుపు) (3) ఒకసుప్రసిద్ధ కంఠాభరణము (5) [illegible] మనిషియొక్కనడత సామాన్యముగా [illegible] (7) ఎల్లప్పుడు (9) దీని [illegible] వాడుతారు (10) ఈ కాలపు [illegible] ఇవంటిచాల ప్రీతి (11) వీనిగుణములను గురించి అనుభవశాలులయొక్క అభిప్రాయములు చాలవ్యత్యాసముగనుండును. (12) వితాము [illegible] (14) ధ్వని (16) ఇదిలేకపోతే కంటపాకదు (17) వారిశ్చంద్రుడు ఇది ఎప్పుడుఅడిపెరుగడు (19) సార్వభౌ (20) —యొక్క పుసకనాతిరచన [illegible] ఆధారపడియుండును (21) శస్త్రలు (కలగలుపు) 23, [illegible]

వివరములకు, ఏజన్సీపత్రములకు వ్రాయండి:—

భాగ్యనగర పజిల్సు,

[illegible] సికింద్రాబాదు, దక్కన్

సంవత్సరము చందా
౭ హాలీ రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
బ్రిటిషిండి యాకు
సంll చందా
౫-౮-౦ కలదు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Patrika (paper) to the masses In the Dominions
Best Medium for Advertisement

Volume 15 | **Hyderabad-Dn** | **Thursday 3 th April 1941** | **Number 91**

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశము

హైదరాబాదు ద. ఆదివారము ౨౦ తేది ఫీలుఖానా చమన్ లోని "శ్రీసదనము" లో నేడు పగలు (౨) గంటలకు ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశము జరిగినది.

శ్రీయుత మందుముల రామచంద్రరావుగారు అధ్యక్షత వహించిరి. ఈ క్రిందిసభ్యులు విచ్చేసిరి:- యం. వెంకటరామరెడ్డిగారు, ఉపాధ్యక్షులు: చిర్ర పల్లి రామచంద్రరావుగారు కార్యదర్శి. వి. శ్రీనివాసరెడ్డిగారు, కోశాధ్యక్షులు. రావి నారాయణరెడ్డిగారు, కట్టికోట అళ్వారుస్వామిగారు, మిట్ట లక్ష్మీనరసయ్యగారు, బి. ఎల్లారెడ్డిగారు, మాదిరాజు రామకోటేశ్వరరావుగారు (హనుమకొండ) బూర్గుల రామకృష్ణారావుగారు, బి. శేషగిరిరావుగారు (నిజామాబాదు) యం. నారాయణరెడ్డిగారు నల్లగొండ, టి. రామారెడ్డిగారు (సంగారెడ్డి) వెంకటరామేశ్వర జోషిగారు శంకరంపేట, కే. బలవంతరెడ్డిగారు, కందిగాను దత్తాత్రిరావుగారు [కొడంగల్.] పి. హన్మంతరావుగారు (మహబూబునగరం,) బి. ఎల్లారెడ్డిగారు [కరీంనగరం,] శేరుకుంట వెంకటేశ్వరరావుగార్లు.

అధ్యక్షులవారు తమ ప్రారంభోపన్యాసములో గత స్థాయిసంఘ సమావేశమునుండి ఈ మూడు మాసముల కాలమున జరిగినపనుల వివరములను సభ్యులకు తెలుపుచు ప్రచారపర్యటనలోను, నిర్మాణకార్యక్రమముల నిర్వహణములలో ఏవిధమైన యిక్కట్లు గలుగుచున్నది. విశదపరచిరి. ఇటీవల రెండు జిల్లామహా సభలను ఆపివేసిన కారణములను స్పష్టపరచిరి. అష్టమాంధ్ర మహాసభను వరంగల్లు జిల్లావారు మల్కాపురం మహాసభలో ఆహ్వానించియుండిన సంగతి సభ్యులకు జ్ఞాపకముచేయుచు వరంగలుజిల్లా కార్యకర్తలు సభాసన్నాహములలో నిమగ్నులైన సంగతి ఎరుకపరచి ఈలాంటి సందర్భములో ఆ జిల్లామార్చి నల్లగొండ జిల్లాలో మహాసభను ఏర్పాటులు చేయించుటకు కలిగిన కారణములను వ్యక్తపరచిరి. ఈపరిస్థితులన్నిటిని కార్య కారిణీ సభసమగ్రముగ ఆలోచించి చేసిన నిర్ణయమును సభికులకు తెలిపిరి. తరువాత కార్య క్రమమున దిపించుటకు శ్రీకార్యదర్శిగారిని కోరిరి.

శ్రీకార్యదర్శి గారు గతసభాచర్య చదివి వినిపించిన తరువాత ధృవపరచబడెను.

తరువాత ఈ క్రిందితీర్మానములు క్రమముగా ప్రవేశ పెట్టబడి అంగీకరించబడెను:—

౧. నల్లగొండజిల్లా సంఘము యాజమాన్యమున ఆహ్వానసంఘమేర్పడి ఎనిమిదవఆంధ్రమహాసభనల్లగొండ జిల్లాలో చేయుటకు పంపిన ఆహ్వానమును అంగీకరించుటకు కార్యకారిణీ సభవారు చేసిన తీర్మానమును ఈ సభవారు ధృడపరచుచున్నారు.

(అధ్యక్షస్థానమునుండి)

౨. కార్యకారిణీ సభచే సిద్ధపరచి ప్రవేశ పెట్టబడిన వృష సంll ర ఆదాయవ్యయపట్టికను (అంచనా) ఈసభవారు అంగీకరించుచున్నారు.

౩. ప్రతిజిల్లా సంఘము కనీసము (౧౦౦౦) సాధారణ సభ్యులను చేర్చి నిర్మాణ కార్యక్రమమును క్రమపద్ధతిని నడిపించినచో ఆజిల్లాసంఘాలు క్రమసంఘముగ ఎంచబడి సర్వసాధారణ హక్కులన్నింటిని సంక్రమించి యుండగలదని చేసిన వర్కింగుకమిటీ తీర్మానమును ఈసభవారు ధృవపరచుచున్నారు.

౪. ఎనిమిదవ ఆంధ్రమహాసభాధ్యక్ష పదవికి జిల్లాసంఘములు పంపిన అభిప్రాయములను శ్రీకార్యదర్శిగారు చదివివినిపించిన పిదప జిల్లా సంఘముల అభిప్రాయము ననుసరించి శ్రీరావి నారాయణరెడ్డిగారు అష్టమాంధ్రమహా సభాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

౫. ఓరుగల్లుజిల్లా మహాసభ ఆపివేయబడిన విషయమున కార్యకారిణీ సభవారు చేసినతీర్మానమును ధృవపరచుచు ప్రభుత్వమువారుమోపిన షరతులనురద్దుపరుపచేయుటకై తగిన విధానము నవలంబించుటకు ఆధ్యక్షులవారిని ఈసభవారు కోరుచున్నారు.

౬. గతరెండు సంవత్సరముల లో పొరక్కు, తరీ భూములకు మాఫీలు ప్రసాగించినట్లే ఈసంవత్సరపు ఆబీలో అమలుజరుపబడినది. కానిఆబీలో సేద్యముకానట్టి రొక్కస్తా పొరక్కం తాబీ భూములకు పైమాఫీ యాజ్ఞలు అనుసరింపచేయుట లేదని తెలియవచ్చినది. తరీధారాలు ఎక్కువగా నుండుటచే నీమాఫీలివ్వబడుచున్న విగమకే ఏకఫస్లాపొరక్కం తాబీ భూములకు గూడ మాఫీయాజ్ఞలను అనువర్తింపజేసి రైతుల ఆర్థిక కష్టములను తొలగించవలసినదిగ ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

కలకత్తాలో విమానదాడి రక్షణప్రయత్నాలు

కలకత్తా, మార్చి ౨౮

వంగ రాష్ట్రప్రభుత్వం వారి ఉత్తర్వులననుసరించి కలకత్తా కార్పొరేషనువారు కలకత్తానగరంలోని వివిధపార్కులలోను మనుష్యులు దూరొప్పేయుటకు తగినంతలోతుగల అగడ్తలను త్రవ్వించే ప్రయత్నంచేస్తున్నారని తెలుస్తున్నది.

ముఖ్యంగా పెంకటలయినప్రధానమైన పార్కులలో కందకాలుత్రవ్వుదురట. ఈపార్కులనుత్రవ్వినతర్వాత ప్రభుత్వంవారు ఈపనిసరిగా చేసున్నదని నిర్ణయిస్తే తర్వాత సుమారు నూరుచోట్ల, కలకత్తాపల్లిసపార్కులలోనూ యితరగల హిరంగప్రదేశాలలోను అగడ్తలను త్రవ్వించుట ఆరంభింతురు.

కలకత్తానగరంమీద నిజమైనవిమానదాడి జరిగే ప్రమాదకరసందర్భంలో మంచినీటి పెద్ద గొట్టాలకును, మురికినీటి పెద్దగొట్టాలకును హ్రై యిసేజీకాలువలకును పంపింగుస్టేషనులకును జరిగేనష్టాలను ఎదుర్కొనుటకు అవసరమయిన విధానాలను ఏర్పాటుచేయవలసిన అవసరంగురించి వంగప్రభుత్వంవారు కలకత్తాకార్పొరేషనుకుముందుగా తెలియజేసినారు.

ఈపైవిషయాలలో కలకత్తాకార్పొరేషను వారు చేయదలచుకొన్న పనులను అన్నిటిగురించి వెంటనే ఆలస్యలేకుండా ప్రభుత్వంవారికి తెలియజేయవలెననికూడ ప్రభుత్వం కోరిరి.

సిక్కులకోరికలుతీరుట

తీవ్రచర్యమానుట

అమృతసర్, మార్చి ౨౮

అకాలీలకోరికలను పంజాబుప్రభుత్వం తీర్చినదికనుక తీవ్రచర్యజరుపుట అవసరంలేదని కేంద్ర అకాలీదళం కూడ తెలియపరచిరి

౩ కి అమృతసర్ కు అకాలీజట్లనుపంపరు. గురుగోవింద సింగుదినమువాడు ఊరేగింపు ఏ వీధులగుండా పోవలెనో సూచించుపంజాబుప్రభుత్వ ప్రకటించినందుకును పార్ గోవార్థ ఆరెస్టుఅయినసిక్కులను ప్రభుత్వం విడుదలచేసినందుకును సంతృప్తికనపరుచుచు అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగుప్రకటించినారు

రుమేనియాలో ప్రభుత్వపద్ధతిమార్పు

రుమేనియాలో ప్రభుత్వపద్ధతి మరలమారబోవుచున్నది. ప్రస్తుతపు సైనికపరిపాలనమారిపోయి ఎక్కువమందిసివిలియనులుగల మంత్రివర్గం త్వరలోఏర్పడును జనరల్ ఆంటొనెస్కూ మాత్రంప్రధానమంత్రిగా ఉండవచ్చును.

రుమేనియాయూదుల దురవస్థ

ప్రధానమంత్రి జనరల్ ఆంటొనెస్కూ జారీ చేసిన ఒకక్రొత్తచట్టంక్రింద రుమేనియాలోనిపట్టణాలలోయూదులకుచెందిన భూములను ప్రభుత్వముస్వాధీనం చేసుకొనుచున్నది. ఆస్తి హక్కుదారులకుపరిహారంఇవ్వబడును. దేశానికిఉపయోగపడే పనులుచేసినవారికి చెందినఆస్తులను చాలాకాలానికి తీర్చదగినపద్ధతులమీద ఋణమిచ్చిరి సుకొందురు,

హ.ఘ.వ.నిజాం స్టేట్ రైల్వే

నోటీసు.

ఇందుమూలముగా అందరకు తెలియపరచుట యేమనగా హైదరాబాదు బి. జి. స్టేషన్ క్రింద హైదరాబాదు సిటీబుక్కింగ్ ఆఫీసు తెరువబడినది. ఈఆఫీసు ఈరాష్ట్రంలోనికే పార్సిల్లు పంపు ఏర్పాట్లున్నవి. నరుకులునుపంపు రేట్లుబయిటికి పార్సిల్లు పంపువి యుండును.

బ్రిటిష్ యుద్ధనౌకలపై ఫ్రెంచి ఫిరంగుల కాల్పులు

అల్జీరియాలో ఫ్రెంచిసముద్రతీర ఫిరంగిదళాలు బ్రిటిషునౌకాదళాలు కొన్నిటిపై ఫిరంగులు కేసినవి.

"వాలుగు వాణిజ్యనౌకలు ఒకఫ్రెంచిడిస్ట్రాయరు తోడు తీసుకొని జిబ్రాల్టరుజలసంధిద్వారా ప్రయాణం చెయ్యబోతుండెను ఈ నౌకలు జర్మనీకోసం ముఖ్యమైన యుద్ధసామగ్రి తీసుకపోతుండెను. నౌకలను అడ్డగించుటకు బ్రిటిషునౌకలకు ఉత్తరువుచేయబడినది కాని ఈఫ్రెంచినౌకలు స్పానిష్ ప్రాంతీయ సముద్రాలలోపుప జలసంధిద్వారా దాటుకొనిపోయినవి. ఫ్రెంచినౌకలు స్పానిష్ ప్రాంతీయసముద్రాలను దాటిపోయినతరువాత బ్రిటిషునౌకాదళాలు వాటి అడ్డగించి మామూలుపద్ధతి ప్రకారం సోదా చేయుటకోసం వాటినిఆగవలెనని ఆజ్ఞాపించెను. అప్పుడు సమీపంలోవున్న ఫ్రెంచిసముద్రతీర ఫిరంగిదళాలు బ్రిటిషునౌకలపై ఫిరంగిదెబ్బలనుపేల్చినవి. నౌకలు బ్రిటిషు వ్యాప రక్షణకోసం వాటిపై ఎదురుదెబ్బ తీయవలసివచ్చినది. ఫ్రెంచి సముద్రతీర ఫిరంగిదళాలు దెబ్బలుతగిలినవి.

A prod నౌకాదళాలు జిబ్రాల్టరుపై మరలిపోతుండగా ఫ్రెంచివిమానదళాలు వాటిపై రెండు దాడిచేసినవి కాని బ్రిటిషునౌకాదళాలు ఏమాత్రం గానూ నష్టపడలేదు.

పూర్వపు ఫ్రెంచిమంత్రుల విడుదల

పూర్వపు ఫ్రెంచిమంత్రులు డలాడియర్, నాడుగార్లు విడుదలచేయబడిరని మాస్కో రేడియో ప్రకటించినది. వీరుమరల తమ నిజకీయచర్యలు సాగించుకో తిరిగి జైలుకు పంపబడుదురట.

ఒకీమంత్రి వర్గానికిముందుండిన మంత్రులలో ఆరుగురుప్రముఖులు తిరిగి అరెస్టుచేయబడిరట.

సంవత్సరాది పండుగ

నిజాంపేటలో దేవోద్ధారక హరిజనపాఠశాల యందు సంవత్సరాదిపండుగ జరుపబడెను. వృషసంవత్సర పంచాంగశ్రవణ మొనర్చబడెను. ఈ సందర్భమునచే హరిజనసోదరుడు దోసపాటివెంకయ్యకు, ఇటికాలరామయ్య కుమార్తె చిలుకమ్మ తిరపమ్మనుయిచ్చి అతివైభవముగా వివాహము జరుపబడెను. హరిజనులు (మాలమాదిగ) తమ అంతర్విభేదములనువదలి కలసిమెలసి అందరును వివాహమునపాల్గొనిరి. సుమారు రెండువందల మంది హరిజనులును పదిపన్నెండు మంది హరిజనసేవాసంఘనిర్వాహకులును హాజరయిరి. వధూవరులనాశీర్వదించిరి. జయప్రదమగు నూతనసంవత్సరము మంగళప్రదమైన వివాహముతో ప్రారంభింపబడెను.

తరువాత హరిజనులొకచోట గూడి వారిలోవారు కొన్ని కట్టుబాట్లొనరించుకొని కొంతమంది పెద్దలను ఒకసంఘముగా [హరిజనసంఘముగా] నియమించుకొని వారిఆజ్ఞలకు ఠక్కువవారందరును లోబడియుండునట్లు ఏర్పాటు చేసుకొనిరి.

ప్రారంభము ... వచ్చుచున్నది!

3 1—41 గురువారము

ప్రజలందరిచే మన్ననలబొందిన

ప్రభాత్ వారి

పౌరాణికచిత్రము

గోపాలకృష్ణ

గోపాలకృష్ణుని బాల్యము,

తుంటరి కృత్యములు

కనులార గాంచి

ముక్తినందుడు.

శాంతాఆప్టే. రాంమరాఠే,

పరశురాం మొదలైనవారు.

నటించారు.

వచ్చుచున్నది!!

మీరుచిరకాలమునుండి వేచియున్న

ప్రభాత్ వారి

అసమానచిత్రము.

పడోసి

" ప్రస్తుతము భారత దేశమును బాధించుచున్న హిందూముస్లిం ఐక్యతా సమస్యను ... సులభముగా పరిష్కరించినది.

గీత మతములు భిన్నములైనను పవిత్రప్రేమను ఆధిభావము యుండవలెనని నిరూపించి మాధుర్యమును పొర్రదోలినం.

మీర్జా, ఠాకూర్ల జీవితములే యిందుకుతార్కాణము.

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రల్)

Printed and Published by, G Ramakrishna Reddy at the Golk... Hyderabad Dn, Editor- S Prathapa Reddy B. A B.L.